0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 262 విశాఖపట్నం, 03 ఆగస్టు 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

ఇద్దరు మహిళల్ని రాజ్యసభకు నామినేట్ చేయండి

మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్నాయి. ఇటీవల ఇద్దరు మహిళల్ని నగ్నంగా ఊరేగించిన ఘటన సోషల్ మీడియాలో వైరలవ్వడంతో సంచలనం సృష్టించిన నంగతి తెలిసిందే. ప్రస్తుతం పార్లమెంట్‌లో జరుగుతున్న వర్షాకాల సమావేశంలో కూడా మణిపూర్ అంశాన్ని విపక్ష పార్టీలు లెవనెత్తడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. మణిపూర్ అంశంపై ప్రధాని మాట్లాడాలని విపక్ష కూటమి అయిన ఇండియా డిమాండ్ చేసింది. అమిత్ షా మాట్లాడుతారని బీజేపీ పార్టీ చెప్పినప్పటికీ విపక్షాలు వెనక్కు తగ్గలేదు. ఈ నేపథ్యంలో అవిశ్వాస తీర్మానం పెట్టిన నంగతి కూడా తెలిసిందే. దీంతో ఈ అంశంపై ఆగస్టు 10 ప్రధాని మోదీ మాట్లాడనున్నారు. ఆయన ఏం మాట్లడనున్నారో అనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉండగా ఇండియా కూటమి సభ్యులు మరో నిర్ణయం తీసుకున్నారు. మణిపూర్ నుంచి ఇద్దరు మహిళలను రాజ్యసభకు నామినేట్ చేయాలని కోరారు. ఈ మేరకు

(మిగతా 2లో)

లోక్ సభలో షెడ్యూల్ కులం రాజ్యాంగ సవరణ బిల్లు

అణగారిన వర్గాల అభ్యున్నతికై జాతీయ బడ్జెట్ లో వారిని ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు వెనకబడిన తరగతులకు 38, 605 కోట్లును , షెడ్యూల్డ్ కులాలకు 20,005 కోట్లును మరియు షెడ్యూల్డ్ తెగల కొరకు ప్రతిపాదించిన 6,929 కోట్లు రూపాయలను కేటాయించడం జరిగిందని. ఈ కేటాయించిన బడ్జెట్లు నూటికి నూరు శాతం అమలు చేయవలసిందిగా సభ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తద్వారా వారి యొక్క సామాజక ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని ఎంపీ గారు తెలిపారు.

అదేవిధంగా విద్య మరియు ఆర్థిక అభివృద్ధితోపాటు న్యాయ వ్యవస్థలో కూడా సమచిత స్థానాన్ని వీరికి కేటాయించవలసిన ఆవశ్యక ఎంతైనా ఉందని తెలిపారు. నేడు కేవలం ఐదుగురు మాత్రమే ఎస్సీలు సుప్రీంకోర్టు జడ్జిలుగా మరియు 850 మందికి గాను 24 మంది మాత్రమే హైకోర్టు జడ్జిలుగా ఉన్నారు అని తెలిపారు. కావున దీనిని పరిగణలకు తీసుకుని న్యాయ వ్యవస్థలో వీరికి స్థానం కల్పించే విధంగా పాలసీలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన అరకు ఎంపీ.

మిస్ టీన్ ఆంధ్రప్రదేశ్-2023 టైటిల్ విజేతగా అనకాపల్లి యువతి

ఉమ్మడి విశాఖ జిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన ఒక యువతి మిస్ టీన్ ఆంధ్రప్రదేశ్-2023 టైటిల్‌ను కైవసం చేసుకుంది. అనకాపల్లి జిల్లా ఎలమంచిలి మండలం కట్టుపాలెం గ్రామానికి చెందిన పండూరి యశ్వినీ మిస్ టీన్ ఆంధ్రప్రదేశ్- 2023 టైటిల్ విజేతగా నిలిచింది. విశాఖకు చెందిన క్లాసిక్ ఎంటర్టైన్మెంట్ అనే సంస్థ ఆధ్వర్యంలో మిస్ టీన్ ఆంధ్రప్రదేశ్- 2023 పోటీలు నగరంలో జరిగాయి.

పలు దశలుగా జరిగిన

(మిగతా 2లో)

తొలి ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రటించిన జనసేన

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా సంవత్సర కాలమే ఉండడంతో రాష్ట్ర రాజకీయాలు ఊపందుకుంటున్నాయి. పార్టీ తరపున విజయ కేతనం ఎగరవేసే నాయకులనే వచ్చే ఎన్నికల్లో బరిలోకి దింపాలని వైసీపీ, టీడీపీ, జనసేన భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అన్ని రకాల సమీక్షలు కూడా జరుపుతున్నాయి. ఇలాంటి సమయంలోనే జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఓ అడుగు ముందుకేశారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ తరపున పోటీ చేసే తొలి ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించారు. 2018 నాటి నుంచి జనసేన పార్టీకే అంకితమై తన వంతు సేవలందిస్తున్న మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ తెనాలి నుంచి పోటీ చేస్తారని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ని గెలిపించడం ఎంతో అవసరమని తెనాలి నాయకులకు జనసేనాని సూచించారు. ఇదిలా ఉండగా.. వచ్చే ఎన్నికల్లో జనసేన పొత్తులతోనే బరిలోకి దిగుతుందన్న ప్రచారం కొనసాగుతోన్న నేపథ్యంలో, పవన్ తన పార్టీ నుంచి పోటీ చేసే తొలి ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించి అన్ని పార్టీలకు షాక్ ఇచ్చారు. మరోవైపు నాదెండ్ల మనోహర్ తెనాలి నియోజకవర్గం నుంచే 2004, 2009 కాంగ్రెస్ తరపున పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన 2014 ఎన్నికల్లో కూడా ఆయన తెనాలి నుంచే బరిలోకి దిగి ఓటమిని చవిచూశారు.

యువకుడికి కిక్కెక్కింది.. కారు చెట్టెక్కింది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ విజపి రోడ్డులో ఇన్నోవా బీభత్సం తీవ్ర కలకలం సృష్టించింది. హై స్పీడ్ గా దూసుకొచ్చిన ఇన్నోవా.. పార్కింగ్ లో ఉన్న వాహనాలను ఢీ కొట్టి చెట్టు పైకి ఎక్కింది. దాదాపుగా పది అడుగుల ఎత్తులో చెట్టుపైకి ఎక్కి ఆగింది. కారులో యువతి సహా ముగ్గురు ప్రయాణిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఎనిమిది టూవీలర్లు ధ్వంసం అయ్యాయి. స్పాట్లో భయానక దృశ్యాలు కనిపిస్తున్నాయి. అదృష్టవశాత్తు పార్కింగ్లో జనం లేకపోవడంతో ప్రాణాపాయమే తప్పింది. కారును పోలీస్ స్టేషన్ కు తరలించారు.

విజపి రోడ్ లో పేరుమోసిన సోమా రెస్టో బార్ ఉంది. ఆ బార్ పార్కింగ్ నుంచి బయటకు వచ్చింది ఇన్నోవా. కారులో ప్రయాణిస్తున్న వాళ్లు కూడా సోమా బార్ నుంచి బయటకు వచ్చినట్లు చెబుతున్నారు. తప్పు తాగి వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సోమ బార్కు ఇన్నోవా వస్తున్నట్లుగా యువతి డ్రైవ్ చేస్తున్నట్లు కనిపించింది. సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా ప్రమాదం జరిగినప్పుడు కారు డ్రైవింగ్ సీటులో యువకుడు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. జనం ఉండి ఉంటే ప్రాణాపాయమే..

ఘటనా స్థలంలో భయానక దృశ్యాలు కనిపిస్తున్నాయి. టూవీలర్లు చెల్లాచెదురుగా పడిపోయాయి. శకలాలు రోడ్డుపై విచ్చలవిడిగా కనిపిస్తున్నాయి. ఘటనను ప్రత్యక్షంగా చూసిన స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

(మిగతా 2లో)

చిన్నారి పైనుంచి వెళ్లిన స్కూల్ బస్సు

హైదరాబాద్ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్డుపై ఏర్పడిన గుంతలు, స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఎనిమిదేళ్ల చిన్నారి మృతి చెందింది. తండ్రి చిన్నారితో కలిసి బైక్ పై వెళ్తుండగా.. గుంత రావడంతో బ్రేక్ వేశాడు. ఈ సమయంలో వెనుక నుంచి స్పీడ్గా వస్తున్న స్కూల్ బస్సు.. బైక్ను ఢీకొట్టింది. దీంతో చిన్నారి ఆమె తండ్రి కింద పడిపోయారు. ఈ క్రమంలో కిందపడిన చిన్నారిపై నుంచి బస్సు వెళ్లింది. దీంతో చిన్నారి అక్కడిక్కడే మృతిచెందింది. ఈ ఘోర ప్రమాదం హైదరాబాద్ నగరంలోని బాచుపల్లిలో జరిగింది. సాఫ్ట్వేర్ ఉద్యోగి కోర్ దంపతులకు ఎనిమిదేళ్ల చిన్నారి దీక్షిత ఉంది. వీరు భోరంపేటలోని ఇంద్రప్రస్థ అపార్ట్మెంట్నివాసముంటున్నారు. కాగా.. చిన్నారి దీక్షిత బొరంచేట్ ధిల్లి పబ్లిక్ స్కూల్లో 3వ తరగతి చదువుతోంది. రోజూలానే బుధవారం ఉదయం కిషోర్ చిన్నారిని స్కూల్లో దింపేందుకు స్కూటీపై వెళ్తున్నారు. ఈ క్రమంలో రెడ్డీస్ లాబ్ దగ్గర రోడ్డుపై గుంత ఉండటంతో సడెన్ బ్రేక్ వేశాడు. ఈ క్రమంలో వెనుక నుండి వచ్చిన స్కూల్ బస్సు స్కూటీని ఢీకొట్టగా.. కిషోర్ ఎడమ వైపు .. పాప దీక్షిత కుడి వైపు పడిపోయారు. ఈ క్రమంలో స్కూల్ బస్సు పాపపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాలతో చిన్నారి అక్కడిక్కడే మరణించింది. చిన్నారి తండ్రికి తీవ్ర గాయాలు కాగా.. అతన్ని ఆసుపత్రికి తరలించారు.

విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనతో దీక్షిత కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. రోడ్డుపై ఉన్న గుంతలకారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

ప్రియాంక గాంధీ ఒక టీచర్

ప్రియాంక గాంధీ.. జాతీయ రాజకీయాల్లో ఇప్పుడు బాగా వినిపిస్తున్న పేరు. రాజీవ్ గాంధీ-సోనియా గాంధీ కూతురిగా, అంతకు మించి తన నానమ్మ ఇందిరా గాంధీ పోలికలతో అందరినీ ఆకట్టుకుంటున్న ప్రియాంక గాంధీ వాద్రా జాతీయ రాజకీయాల్లోనే కాకుండా, దేశ వ్యాప్తంగా ప్రధాన వార్తల్లో నిలుస్తూ వస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ హవాతో కాంగ్రెస్ పని ఖతమైందని అనుకుంటున్న తరుణంలో.. తనదైన శైలిలో పార్టీకి పునరుజ్జీవం పోస్తున్నారు ప్రియాంక గాంధీ. తల్లి, సోదరుడితో కలిసి కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని క్రమిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె దేశ వ్యాప్తంగా పర్యటనలు సాగిస్తున్నారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలున్నా.. ప్రచారంలో పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు క్రమిస్తున్నారు. ఆమె వాక్చాతుర్యం, ఆమె రాజకీయ వ్యూహాలు, ప్రచార శైలి అన్నీ విభిన్నమే. అందుకే, ఆమె గురించి తెలుసుకోవడానికి చాలా మంది ఇంట్రస్ట్ చూపుతారు. గాంధీ కుటుంబంలో జన్మించిన ఆమె చిన్న తనంలో ఏం చేసేవారు? ఉన్నత చదువులు ఏమైనా చదివారా? చదివితే ఏం చదివారు? ఉద్యోగం ఏమైనా చేశారా? చేస్తే ఆమె తొలి జీతం ఎంత? అసలు ఆమె బాల్యం నుంచి ఇప్పటి వరకు జీవితం ఎలా సాగింది.. ఇలాంటి ఇంట్రస్టింగ్ అంశాల గురించి ఇవాళ మనం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

ప్రియాంక గాంధీ చిన్ననాటి విశేషాలు..

భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ దంపతుల గారాలపట్టి అయిన ప్రియాంక గాంధీ ఢిల్లీలోని హెూలీ ఫ్యామిలీ హాస్పిటల్‌లో జనవరి 12, 1972లో జన్మించారు. ఆమె కంటే ముందు రాహుల్ గాంధీ జన్మించారు. ప్రియాంక గాంధీ మొదట అంటే 1984 వరకు డెహ్రాడూన్‌లోని వెల్హామ్ గర్ల్స్ స్కూల్‌లో చదివారు. ఆ తరువాత భద్రతా కారణాల దృష్ట్యా రాహుల్, ప్రియాంక ఇద్దరినీ సోత ఢిల్లీలోని డే స్కూల్‌లో చేర్పించారు. ఇక ఇందిరా గాంధీ హత్య తరువాత కొంతకాలం ఇంట్లోనే ఉండి చదువుకోగా.. ఆ తరువాత జసస్ అండ్ మేరీ కాలేజ్, ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి సైకాలజీలో గ్రాడ్యూయేషన్ పొందారు ప్రియాంక.

ప్రియాంక గాంధీకి సైకాలజీపై మక్కువ ఎక్కువ. ముఖ్యంగా చిన్న పిల్లలను అర్థయనం చేయడం అంటే ఆమెకు చాలా ఇష్టం. అందుకే ఆమె డైల్డ్ సైకాలజీలో పోస్ట్ గ్రాడ్యూయేషన్ చేయాలనుకున్నారు. అంతకు ముందు.. సోత ఢిల్లీలోని ఓ నర్సరీ స్కూల్‌లో చిన్న పిల్లలకు అర్ట్ అండ్ క్రాఫ్ట్‌లో శిక్షణ ఇచ్చారు. ఇక ఆమె అప్పటికే క్లాస్ 16 కు సంబంధించిన రెండు స్కిల్‌లకు డైరెక్షన్ కూడా చేశారు. అప్పటికి ప్రియాంక గాంధీ వయసు 21 ఏళ్లు. ఇక అర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్‌గా(1993లో) ప్రియాంక గాంధీ రూ. 1,200 జీతం తీసుకుందని సమాచారం. అంతేకాదండోయ్.. ప్రియాంక గాంధీ రేడియో ఆపరేటర్‌గానూ పని చేశారు. ఆ తరువాత ఢిల్లీకి చెందిన ప్రముఖ బిజినెస్ మెన్ రాబర్ట్ వాద్రాతో ఫిబ్రవరి 18, 1997లో ప్రియాంక గాంధీ వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. ఇలా కుటుంబ వ్యవహారాలను

(మిగతా 2లో)

సుమారు రూ.3.34 కోట్ల అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయంగా వైయస్సార్ పార్టీ పనిచేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె 5 వ జోన్ 49 వ వార్డు పరిధిలోని సూర్య నగర్, అయ్యప్ప కాలని, బార్మా క్యాంపు, ఎన్ జ జ ఓ కాలనీ, సత్య నగర్, మాణిక్యాంబ కాలనీ తదితర ప్రాంతాలలో సుమారు రూ.3.34 కోట్ల అభివృద్ధి పనులకు ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్ వార్డ్ కార్పొరేటర్ అల్లు శంకర్ తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో మౌలిక వసతుల కలపనే ప్రధాన ధ్యేయంగా వైస్ఆర్సిపి పార్టీ పనిచేస్తుందని, దేశంలోనే విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. విశాఖ పై ఉన్న అభిమానంతో రాష్ట్ర ముఖ్యమంత్రి మంగళవారం వేలాది మందికి ఉపయోగపడే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారని తెలిపారు. 49 వ వార్డులో కార్పొరేటర్ విస్తృతం మేరకు ఇప్పటికే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని నేడు సుమారు రూ.3.34 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు.

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

ఇద్దరు మహిళల్ని రాజ్యసభకు నామినేట్ చేయండి

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు విజ్ఞప్తి చేశారు.ఇలా చేయడం వల్ల మహిళలపై జరుగుతున్న దాడులను సరిదిద్దడంకు సహాయపడుతుందని వారు భావించారు. ఇటీవల మణిపుర్ పర్యటనకు వెళ్లొచ్చిన 21 మంది ఇండియా కూటమి సభ్యులు బుధవారం రోజున రాష్ట్రపతి ముర్మును కలిశారు. ప్రస్తుతం మణిపుర్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనల నమన్యలు పరిష్కరించాలని ఇందుకోసం చొరవ తీసుకోవాలని ఆమెను కోరారు. అలాగే మణిపుర్‌లో జరుగుతున్న అల్లర్లపై ప్రధాని మోదీ పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని అడగాలని కోరారు. మణిపుర్‌లో వేరు వేరు వర్గాలకు చెందిన ఇద్దరు మహిళలను రాజ్యసభ్యకు నామినేట్ చేయాలని రాష్ట్రపతికి సూచించామని.. ఈ చర్య మణిపుర్‌లో జరుగుతున్న అమాయుత్యాలను సరిదిద్దడంకు వీలుగా ఉంటుందని తృణముల్ కాంగ్రెస్ సభ్యురాలు సుస్మితా దేవ్ తెలిపారు. ఇక రాష్ట్రపతిని కలిసిన వారిలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఎన్సీపీ అధికనేత పవార్ తదితరులు ఉన్నారు.

మిస్ టీన్ ఆంధ్రప్రదేశ్-2023 టైటిల్ విజేతగా అనకాపల్లి యువతి

ఈ పోటీల్లో తొలత స్టార్ కిడ్స్- 2023, స్టార్ ఆంధ్రప్రదేశ్-2023 ప్యాషన్ షో గ్రాండ్ ఫినాలేకు రెండు విభాగాల్లో రాష్ట్రం నలువైపుల నుంచి పలువురు మహిళలు, చిన్నారులు హాజరయ్యారు. వివిధ దశల్లో ఈ పోటీలు ఆసక్తికరంగా జరిగాయి. ఏరిలో కొంతమందే ఫైనల్ కు చేరారు..ఈ పోటీలకు ఆధిపులుగా, న్యాయనిర్ణేతలుగా బిగ్‌బాస్ ఫేమ్ అనిల్ రాథోడ్, న్యాయ నిర్ణేతగా మిస్టర్ ఒలింపియా అరుణ్ పాల్, మిస్ ఇండియా 2022 సంతోషిని హాజరయ్యారు. ఆన్ని విభాగాల్లో మెరుగైన ప్రదర్శన చూపిన యశస్వినిని న్యాయనిర్ణేతలు విజేతగా ప్రకటించారు. అనంతరం ఆధిపులు విజేతలకు బహుమతులు అందజేశారు. స్టార్ ఆంధ్రప్రదేశ్ సీజన్ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5 వేల మంది ఆడిషన్స్‌లో పాల్గొనేందుకు ఆసక్తి చూపినట్లు తెలిపిన నిర్వాహకులు తెలిపారు. ఏరిలో 68 మంది మాత్రమే ఎంపిక చేసినట్లు ఎవరించారు.

యువకుడికి కిక్కెక్కింది.. కారు చెట్టెక్కింది

మరి కొంతమంది అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడూ రద్దీగా ఉండే విజపి రోడ్లో అర్ధరాత్రి కావడంతో కాస్త తాకిడి తగ్గింది. వాహనాల పార్కింగ్ స్లేస్ లో కూడా జనం లేకపోవడంతో ఘటన జరిగినప్పటికీ ఎవరికి ఎటువంటి ప్రాణహాని కలగలేదు. అయినా అరు టూవీలర్ ధ్వంసమైన దృశ్యాలు చూస్తుంటే అందరూ భయంతో వణికిపోతున్నారు.కారు ఆ జల్లాదే..!

విశాఖ విజపి రోడ్ లో కారు బీభత్సం ఘటనపై దర్యాప్తు ప్రారంభమైంది. AP 26BR 9 రిజిస్ట్రేషన్ నెంబర్ తో ఇన్నోవా క్రిష్ణ కారు బీభత్సం సృష్టించింది. అరు వాహనాలను ధ్వంసం చేస్తూ పది అడుగుల దెట్టుపైకి ఎక్కి ఆగింది. వాహనం యశ్వంత్ ములుక్ పేరుతో రిజిస్ట్రేషన్ అయి ఉంది. నెల్లూరు వేదయపాలెం ఆధ్రస్ తో రిజిస్ట్రేషన్ అయి ఉంది వాహనం. సామ బార్ లోకి వాహనం వెళుతున్న సమయంలో డ్రైవింగ్ సీట్లో యువతి ఉన్నట్లు పోలీసుల ప్రాథమిక గుర్తించారు. ప్రమాదం జరిగినప్పుడు కారు ఎవరు డ్రైవ్ చేస్తున్నారో దానిపై విచారణ కొనసాగుతోంది. వాహనం నడుపుతున్న వారిని ట్రాక్ చేస్తున్నరు పోలీసులు.

నిబంధనలో ఉల్లంఘన..

బీభత్సం సృష్టించిన ఇన్నోవా పై.. పోలీసులు అనేకసార్లు ఫైన్ విధించినట్లు తెలుస్తోంది. వాహనం నెంబర్ ప్లేట్ కూడా నిబంధనలు ఉల్లంఘించినట్లుగా గుర్తించారు. గతంలో హై స్పీడ్ పై కూడా ఒక చలాన్ కూడా విధించారు. త్రీ టౌన్ పోలీసులు పూర్తి ఎంక్వయిరీ ప్రారంభించారు.

ప్రియాంక గాంధీ ఒక టీచర్

మాసుకుంటూనే.. ఇటు తన తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ గాంధీకి రాజకీయ పరంగా సహయ సహకారాలు అందిస్తు వస్తున్నారు. రాజకీయాల్లోకి రానప్పటికీ.. ప్రజలకు పీలైనంత వరకు సేవ చేస్తానంటూ ప్రకటించిన ప్రియాంక గాంధీ.. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ప్రతినిధులైన రాయ్ బరేలీ, అమేథీ నియోజకవర్గాలను తరచూ సందర్శిస్తుంటారు. అక్కడి ప్రజలకు అండదండగా ఉంటారు. అయితే, 2014 తరువాత పరిస్థితుల నేపథ్యంలో ప్రియాంక గాంధీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. రావడం రావడంతోనే తన మార్క్ స్టీట్‌ఫో ఎన్నికల పాలకులపై వాగ్బాణాలు సంధిస్తున్నారు. అయా రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలోనూ పాల్గొన్నారు. ఇటీవల కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంలో ఆమె కూడా కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఆమె నాయకత్వంపై బలమైన సంకేతాలు వస్తున్నాయి. తదుపరి జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రియాంక గాంధీ నిలబడతారనే ప్రచారం కూడా జరుగుతోంది. మరి ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? ఎన్నికల బరిలో నిలిస్తే ఎక్కడి నుంచి పోటీ చేస్తారు. అనేది ఆసక్తికరంగా మారింది

సుమారు రూ.3.34 కోట్ల అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

పనులు వెంటనే మొదలుపెట్టి నిర్ధిత సమయానికి పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రొయ్య వెంకటరమణ జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసు ఉప కార్యనిర్వాహక ఇంజనీరు ఇతర జీవీఎంసీ అధికారులు, సచివాలయ కార్యదర్శిలు, వైఎస్ఆర్సీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తల్లి బిడ్డల దగ్గరికే పౌష్టికాహారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తల్లి బిడ్డలు సంపూర్ణమైన ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం వారి ఇంటి వద్దకే పౌష్టికాహారం పంపిస్తున్నారని శ్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కే.అనంతలక్ష్మి తెలిపారు. బుధవారం నగరంలో గుండాల వద్ద గల సచివాలయాల సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, పిల్లల ఆరోగ్యం కోసం పౌష్టికాహార కిట్లను ప్రభుత్వం అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 74 అర్బన్, 1834 గ్రామీణ ప్రాంతంలో 1908 అంగన్వాడి కేంద్రాల పరిధిలో 9597 మంది గర్భిణులు, 8751 బాలింతలు మొత్తం 18, 348 మందికి 5వ తారీఖు లోగా అందజేస్తున్నారని చెప్పారు. 3 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు 1/2 కేజీ పామాయిల్ 13 గుడ్లు రెండున్నర లీటర్ల పాలు రెండు కేజీల బోడి పిండి కేజీ అటుకులు పావు కేజీ బెల్లం పావు కేజీ వేరుశెనగ చెక్కిలు పావు కేజీ ఖర్జూరం, రెండవ విడత 16,17 తేదీల్లో 12 గుడ్లు రెండున్నర లీటర్ల పాలు ప్రతినెల ఇస్తారని చెప్పారు.

జిల్లా పరిషత్ ఉప చైర్ పర్సన్ బి.వరాహ సత్యవతి మాట్లాడుతూ అందజేస్తున్న న్యూట్రిషన్ పుడ్ ఉపయోగించుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు మాట్లాడుతూ తల్లి, బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉండాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశంతో వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేస్తున్నారని తెలిపారు. గర్భవతులు, బాలింతలు తప్పకుండా ఉపయోగించుకోవాలన్నారు. మహిళాభ్యుదయం కోసం, వారి ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గర్భిణులకు లను అందజేశారు.ఈ సమావేశంలో స్థానిక నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, కలగా గున్నయ్య నాయుడు, పెంటకోట జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దసరాకు జగన్ సంచలన నిర్ణయం తీసుకోబోతోన్నారు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సాగరనగరం విశాఖపట్నానికి రాజధానిని తరలించాలనే ప్రతిపాదనలను ఎప్పటినుంచో ఉన్నాయి. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే మూడు రాజధానుల అంశాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినప్పటికీ- కొన్ని న్యాయపరమైన అడ్డంకుల వల్ల ఇవి కార్యరూపం దాల్చుట్లేదు.

ఈ ఏడాది మాత్రం విశాఖపట్నాన్ని కార్యనిర్వాహక రాజధానిగా బదలాయించా లనే పట్టుదలతో ఉంది వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం. ఈ దిశగా దూకుడును పెంచింది. ఒకవంక కొత్త బిల్లుపై కసరత్తు పూర్తి చేస్తూనే మరోవంక-నిర్మాణాలకూ పూనుకుంది. విశాఖ పట్నాన్ని రాజధానిగా బదలాయించబోతోన్నామని, తాను కూడా అక్కడికే తరలి వెళ్లబోతోన్నానంటూ వైఎస్ జగన్ సైతం ఇటీవలే ప్రకటించిన నేపథ్యంలో జాపం చేయకూడదనే నిర్ణయానికి వచ్చింది.

ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి సచివాలయాన్ని అమరావతి నుంచి విశాఖపట్నానికి తరలిస్తామంటూ వైసీపీ సీనియర్ నేత వైవి సుబ్బారెడ్డి ఇటీవలే స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి రాజీధోరణిని పాటించే ప్రసక్తే లేదని, త్వరలోనే దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభమౌతుందని వెల్లడించారు.

విశాఖపట్నంలో అనేక ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్నాయని, వాటి నుంచి పరిపాలన సాగిస్తామని వైవి సుబ్బారెడ్డి చెప్పారు. భీమిలి రోడ్డులో ఖాళీగా ఉన్న వాటిని ప్రభుత్వ భవనాలుగా వినియోగిస్తామని పేర్కొన్నారు. విశాఖపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి చెందిన భవనాలు కూడా ఖాళీగా ఉన్నాయని అన్నారు. భీమిలి రోడ్డులోని భవనాలనే గా వాడుకుంటామని వైవి సుబ్బారెడ్డి వివరించారు.

ఇదే విషయంపై తాజాగా పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దసరా వాటికి వైఎస్ జగన్ సంచలన నిర్ణయాన్ని తీసుకోబోతోన్నారని వ్యాఖ్యానించారు. విశాఖపట్నం, ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తోన్న రాజధాని తరలింపు దసరాలో మొదలవుతుందని చెప్పారు.

వైఎస్ఆర్‌సీపీ నిర్వహించిన పార్టీ అధ్యక్షుడి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గుడివాడ అమర్‌నాథ్ పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు ఇందులో పాల్గొన్నారు. పార్టీ నాయకత్వం, శ్రేణులు, రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటోన్నట్టుగా దసరా నాటికి విశాఖపై జగన్ కీలక నిర్ణయం తీసుకుంటారని, శుభ పరిణామాలు సంభవిస్తాయని అన్నారు.

దసరాకు విశాఖ ప్రజల కోరిక తీరబోతోందని అమరనాథ్ తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, మూలాపేట పోర్ట్ నిర్మాణం, విశాఖలో ఇన్ఫార్టి మాల్, అదాని డేటా సెంటర్.. వంటివి ఏర్పాటుచేస్తున్నాయని చెప్పారు.

3, 5, 8 జోన్ పరిధిలో పీలు ప్రాంతాలకు తాగునీటికు అంతరాయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 3, 5, 8వ జోన్ పరిధిలో పలు ప్రాంతాలకు గురువారం తాగునీటి అంతరాయం కలుగునని జీవీఎంసి పర్యవేక్షక ఇంజనీరు కె వేణుగోపాల్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జీవీఎంసి రైవాడ మంచినీటి సరఫరా పథకం ద్వారా దేవరపల్లి నుండి సరఫరు సీటి సరఫరా చేయు ఓపెన్ కెనాల్ గవరపాలెం వద్ద భారీ వర్షాల కారణంగా గండిపడినందున గండిని మరమ్మతులు చేయ నిమిత్తం ఆగస్టు 03వ తేదీ గురువారం మంచినీటి సరఫరాకు దిగువ తెలిపిన ప్రాంతాలకు అంతరాయం కలుగునని తెలియజేశారు. 3వ జోన్ 14, 24, 26వ వార్డులలో డాక్టర్స్ కాలనీ, ఏపీ ఎస్ఇబి కాలనీ, ఎంఎంటిసి కాలనీ, అంబేద్కర్ నగర్, ఇందిరా గాంధీ బొమ్మ లైన్, చైతన్య నగర్, కనకమ్మ టెంపుల్, కెపెన్ ఏరియా, గాంధీనగర్, శారద స్కూలు, టల్ట్ కోపనేటివ్ బ్యాంకు, క్రాంతి నగర్, ఎన్ హెచ్-16 రోడ్డు, లలిత నగర్, రామకృష్ణ నగర్, 80 అడుగుల రోడ్డు, ఎన్టిజిఎస్ కాలనీ, చిన్నారు, మంగళ వీధి మొదలైనవి. 5వ జోన్ లో 44, 46, 47, 50, 51, 54, 57వ వార్డుల పరిధిలో గల మర్రిపాలెం, జ్యోతి నగర్, మహారాణి వీధి, బాపూజి నగర్, మాధవధార వూడా లే అవుట్, మాధవధార, కళింగ నగర్, ఎన్టివీఎస్ కాలనీ, పట్టాభిరెడ్డి తోట, సూర్య నగర్, సిద్ధార్థ నగర్, తుమ్మిడి పాలెం, సుభాస్ నగర్, భవాని గార్డెన్, కస్తూరి నగర్ 1, శాంతినగర్-1, 2, సంజవయ్య నగర్ హిల్ ఏరియా, బాపూజి నగర్ 1, 2, అంబేద్కర్ ఎస్టేట్, సురేష్ రామ్ నగర్, పెద్ద కొత్తూరు హిల్ ఏరియా దిగువ భాగం, రాంజి ఎస్టేట్, తిక్కవానిపాలెం కాలనీ, జై ప్రకాష్ నగర్, కప్పరాడ 1, 2, ఇందిరానగర్ 4 ,5, మహాత్మా గాంధీ నగర్, జవహర్‌లాల్ నగర్, ఏపిఎస్ఆర్ నగర్, శ్రీనివాస నగర్, పోలీస్ క్వాటర్స్, పలవాటి కాలనీ, గోకుల్ నగర్, గొల్ల కంచరపాలెం, దుర్గానగర్, అభిడ్ నగర్, పోస్ట్ ఆఫీస్, గోలీల పాలెం, శ్రీనివాస్ నగర్, నందగిరి నగర్, చెక్కుడు రాయి బిల్డింగ్ ఏరియా, దాడి రామ్మూర్తి కల్యాణ మండపం మొదలైనవి. 8వ జోన్ 92వ వార్డు పరిధిలోని శ్రీరామ నగర్, శ్రీను బాబు నగర్, అజంతా పార్క్, టైలర్స్ కాలనీ, ఉడా కాలనీ, పవర్ ఆఫీస్ ఎదురుగా, ఆర్ ఆర్ పురం, రజక కాలనీ మొదలైనవి. కావున ప్రజలకు తాగు నీటి వలన కలుగు అసౌకర్యానికి చింతిస్తూ మంచినీటి సరఫరా విభాగము జీవీఎంసి వారికి నగర ప్రజలు సహకరించవలసిందిగా కమిషనర్ వారి తరపున కోరుచున్నాము.

నేటి ప్రణాళికే భవితకు బాట

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని, ఇందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని.. ఇదే భవిష్యత్తుకు బంగారు బాటగా మారుతుందని ఐపీఎస్ అద్నాన్ నయీమ్ అస్మీ సూచించారు. ఆనందపురంలోని ది హార్బర్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఇన్వెస్టిచర్ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అద్నాన్ నయీమ్ అస్మీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఆయనకు ఎన్‌సిసి ప్లెటల్‌తో పాటు ప్రిన్సిపాల్ వై.రఘురాజ్ ఘన స్వాగతం పలికారు. చదువుకున్న పాఠశాల పేరు ప్రఖ్యాతుల విద్యార్థుల చేతుల్లోనే ఉన్నాయని, క్రమశిక్షణ, ఉన్నత ఆలోచనలతో ఎదగాలన్నారు. భవిష్యత్‌లో విద్యార్థులు గర్వించదగిన పూర్వ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు వర్తమానంలో బాధ్యతలు స్వీకరించి నిజాయితీగా విధులు నిర్వర్తించాలని ఉద్బోధించారు.

పంచాంగం

గురువారం 03-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షర్తుతువు
అధిక శ్రావణ మాసం

తిథి : బ. విదియ రా. 07.46
నక్షత్రం : ధనిష్ఠ ప. 01.41
వర్జ్యం : రా. 08.14 ల 09.44

ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ ఆత్మహత్య

ముంబయి: బాలీవుడ్ ఇండస్ట్రీలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్‌గా గుర్తింపు పొందిన నితిన్ చంద్ర కాంత్ దేశాయ్ ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం ఉదయం అతడు తన స్టూడియోలో ఈ ఘటనకు పాల్పడ్డాడు. నిన్న రాత్రి నితిన్ దేశాయ్ తన స్టూడియోకు వెళ్లారు. అక్కడే ఉరివేసుకుని మరణించినట్లు ముంబయి పోలీసులు తెలిపారు.

ఇక నితిన్ దేశాయ్ పనిచేసిన ఎన్నో సినిమాలకు జాతీయ అవార్డులు వచ్చాయి. హింది, మరాఠి భాషల్లో స్టార్ హీరోల సినిమాలకు పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. లగాన్, దేవదాస్(2002), జోధా అక్బర్ వంటి ఎన్నో గొప్ప చిత్రాలకు ఆర్ట్ డైరెక్టర్‌గా అయన సేవలందించారు. ఏటికి గానూ ఆయన నాలుగు సార్లు జాతీయ అవార్డులు అందుకున్నారు. కేవలం ఆర్ట్ డైరెక్టరిగానే కాకుండా దర్శకుడిగా, నిర్మాతగా రెండు సినిమాలకు పనిచేశారు. నటుడిగా నాలుగు సినిమాల్లో కనిపించారు.

ఎల్‌టిటి, ఫలక్‌నుమా, కోరమాండల్, వందేభారత్, దురంతో రైళ్లకు అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో హాల్ట్ కల్పించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా కేంద్రమైన తరువాత ప్రయాణ రాకపోకలు పెరిగాయి. రద్దీ ఎక్కువగా వుంది. విశాఖపట్నం నుంచి అనకాపల్లి మీదుగా విజయవాడ వైపు వెళ్లే రైళ్లకు అనకాపల్లి రైల్వే స్టేషన్ వద్ద హాల్ట్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కే లోకనాథం అన్నారు. వివిధ తరగతుల ప్రజలు, వ్యాపారాలు వేనుకొనే వారు, ఉద్యోగులు నకాలంలో గమ్యానికి చేరుకోలేకపోతున్నారు. విశాఖపట్నం నుంచి అనకాపల్లి మీదుగా వెళ్తున్న ఎల్‌టిటి(18519), ఫలక్‌నుమా(12703), కోరమాండల్(12841), వందేభారత్ (20833), దురంతో(22203) రైళ్లకు అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో హాల్ట్ ఏర్పాటు చేసి ప్రయాణం సులభతరం చేయాలని విశాఖ డీఆర్ ఎం ను కోరుతున్నాం.ప్రయాణికుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని విశాఖపట్నం నుంచి విజయవాడ వెళ్లే రైళ్లు, విజయవాడ నుంచి విశాఖపట్నం వెచ్చే రైళ్లకు అనకాపల్లి స్టేషన్‌లో హాల్ట్ ఏర్పాటుచేయాలని ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ డిఆర్ఎం ను ఒక వినతి పత్రంలో కోరారు.

డిజిటల్ సోషల్ మీడియాపై కార్యకర్తలకు అవగాహన పై శిక్షణా తరగతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):డిజిటల్ సోషల్ మీడియా పై అవగాహన కలిగి ఉండాలని సిడిఎంఏ, జిల్లా ప్రత్యేక అధికారి పి కోటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన పీలాగనగర్ ఎంపీ ఇవి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో వార్డ్ సచివాలయ కార్యదర్శులకు నెలరోజులపాటు టెలికమ్యూనికేషన్ కన్సల్టెంట్ ఇండియా ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రతి కార్యదర్శి డిజిస్ సోషల్ మీడియాపై అవగాహన కలిగి ఉండాలని, అలాగే జాబ్ చార్ట్, సర్వీస్ రూల్స్, రికార్డ్స్ క్లిప్పింగ్, రిగిల్ సంబంధించిన విషయాలు తెలిసి ఉండాలని, దీని ద్వారా సాంకేతికపై అవగాహన పెంచుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చు అన్నారు. ఈ శిక్షణ తరగతులు కొన్ని విభాగాలుగా విభజించి ప్రతి విభాగానికి 120 మంది కార్యదర్శులు 4 రోజులపాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఆగస్టు 2 వ తేదీ నుండి సెప్టెంబర్ 14వ తేదీ వరకు ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం కార్యదర్శుల నియమ నిబంధనల పుస్తకం ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్డేజర్ టు స్కిల్ డెవలప్మెంట్ మిలీనియం శ్రీధర్ రెడ్డి, జీవీఎంసి అదనపు కమిషనర్ ఎన్ ఎస్ వర్మ, రీజనల్ డైరెక్టర్ నాగరాజు, జోనల్ కమిషనర్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

గురువారం 03-08-2023

వినయ విధేయతలు

అవకాశం లభించాలే కాని మనం జ్ఞానులమని ఇతరులు గుర్తించాలనేలా ప్రవర్తిస్తాం. మౌలికంగా మనం తెలివి కలిగినవారమని మన నమ్మకం. ఇతరులు ఏదైనా చెబితే దాన్ని ఖండించేందుకు మాటలను అన్వేషిస్తాం. అవసరం లేని గర్వాన్ని పెంచుకుంటాం. దానితో అరిషడ్వర్గాలన్నీ మనలను ఆవహిస్తాయి. వీటితోపాటు అతిశయం అంతరంగంలోకి చేరుతుంది. ఈ ప్రపంచంలో తెలివి అన్నది ఏ ఒక్కరి సొత్తు కాదు. ఈ చిన్న నిజాన్ని మనం తెలుసుకోలేకపోతున్నాం. తెలివితేటలంటే మనకున్న కొద్దిపాటి జ్ఞానాన్ని చర్విత‌చర్వణం చేయడమా?

అందులో మన సొంతం ఒక్కటీ ఉండదు. మన ప్రజ్ఞ ఎక్కడా ప్రస్ఫుటం కాదు. అన్నీ అరువు తెచ్చుకొన్నవే. మన సొంత జ్ఞానం ఏ పాటిదని మనం ఎందుకు విశ్లేషించుకోం? మనలో మౌలికత లేదు. క్రియాశీలత అంతంతమాత్రమే. ఇది నా ఆలోచన, ఇది నా ప్రజ్ఞావిశేషం, ఇది నేను తెలుసుకొన్న సత్యం- అని ఒక్కటంటే ఒక్కటి... చూపగలుగుతున్నామా? పైగా ఇతరులు ఏదైనా చెప్పే ప్రయత్నం చేస్తే, సహేమిరా వినం.

సార్వత్రిక మత సమ్మేళనం అమెరికాలోని చికాగోలో జరిగినప్పుడు ఆ సభల్లో పాల్గొనడానికి భారత్ నుంచి వివేకానందుడు వెళ్లాడు. మహామహులందరూ అక్కడ ఉన్నారు. ఆధ్యాత్మిక జ్ఞానంలో తలలు పండినవాళ్లందరూ ఆ సభలో ఆసీనులయ్యారు. పేరు ప్రఖ్యాతులున్న ఆధ్యాత్మికవేత్త ఒకరు వివేకానందుడి వైపు చూసి కించిత్తు చులకన స్వరంతో 'నీకు ఏం తెలుసునని ఈ సభలకు వచ్చావ్. మేం చెప్పేది వినడానికి లేక నీవు మాకే ఏదో చెప్పాలని ప్రయత్నిస్తున్నావా?' అని ప్రశ్నించాడు. వివేకానందుడు ఎంతో సౌమ్యంగా 'మహాశయా! మీరు చెప్పింది వినడానికి మాత్రమే ఉబలాట పడుతున్నాను' అన్నాడు. 'అదంత సులువు కాదు. ఈ సభలోని వక్తల మాటలు వినేందుకు అర్హత ఉండాలి. ముందు నీకేం తెలుసో మూడు నిమిషాల్లో మాకు వివరించగలవా' అని అతిశయంతో ప్రశ్నించాడు. వివేకానందుడు సరేనంటూ వేదికపైకి ఎక్కి 'నా ఆత్మీయులారా...' అంటూ ప్రారంభించిన ఉపన్యాసం గంటన్నరపాటు ధారాళంగా సాగింది. శ్రోతలందరూ సమ్మోహితులయ్యారు. సభలో అందరి కరతాళధ్వనుల మధ్య వివేకానందుడి ప్రసంగం ముగిసింది. ఆయన ఆధ్యాత్మికంగా ఆవిష్కరించుకొన్న సత్యాన్ని అలవోకగా తెలియజేశాడు. అదీ అసలు సిసలు ప్రజ్ఞావైభవం. మనిషి మానసం నిరంతర అన్వేషి. జ్ఞానం కోసం సదా వెతుకుతూనే ఉండాలి. మనసు అంటే ఏమిటి? అది పాత సామానులు నిలువచేసే గది కాదే! పుస్తకాలు చదివి పురాణాలు వినడం ద్వారా కలిగిన జ్ఞానం మన సొంతమా? కానే కాదు. ఈ జ్ఞానాన్ని మానసం అనే మూలగదిలో దాచి మన సొంతమని గర్వపడితే ఎలా? ఇదేనా మన విద్వత్తు? మన మనసులో కొత్తదనం ఉండాలి, మనలో జీవం ఉండాలి. మన హృదయాంతరాళాల్లో చైతన్యం వికసించాలి. మననును శూన్యం చేసుకోవాలి. నరికొత్త జ్ఞానపరంపరం మనసులోకి చేరడానికి అవకాశం కలిగించాలి. గుప్పెడు మనసు అంటూ కాని, అంతులేని అలౌకిక జ్ఞానాన్ని అది తనలో ఇముడ్చుకుంటుంది. అదే స్వీయ ప్రజ్ఞ. అప్పుడే జీవి స్వతంత్రుడవుతాడు.

ఆదిశంకరాచార్యులను ఆయన శిష్యగణంలోని ఒకడైన కమలనాభుడు ఒక రోజు ప్రశ్నించాడు. 'స్వామీ! ఎందరికో ఎన్నో గొప్పగొప్ప విషయాలు బోధిస్తున్నారు. నాకు మాత్రం ఏదీ చెప్పడం లేదు' అని. అందుకు శ్రీ శంకర భగవత్పాదులు నవ్వుతూ 'ఎందరికో ఎన్నో చెబుతున్నానన్నావు... మరి నీవు వినడం లేదా? అంటే నీ మనసు ఖాళీగాలేదు. నిబ్బరం లేక అది ఉరకలు వేస్తున్నట్టుంది. ముందు నీ మనసును శూన్యంగా చేయి. నేను చెబుతున్నవన్నీ అందులోకి చేరుతాయి. అపుడు నీవు సైతం ప్రజ్ఞావంతుడవుతావు' అన్నారు.

జీవితం ఎన్నో సంవత్సరాల ప్రస్థానంలో అవసరమైనవి అనవసరమైనవి పోగుచేసుకొంటుంది. అవి కొండలుగా పేరుకుపోయి ఉన్నాయి మనలో. ఆ కొండ పేరే 'నేను' అనే మానసం. జన్మజన్మలుగా పేరుకుపోయిన అనవసరమైన చెత్త బరువుగా మోయలేక జీవచైతన్యం వెలవెలబోతోంది. ఆ బరువు నుంచి స్వేచ్ఛ పొందడమే మానవ జీవితానికి విముక్తి, పవిత్రత! జీవి స్వతంత్రం కావడమే జీవన లక్ష్యం. ఆ లక్ష్యాన్ని చేరామా... మనమూ ఆదిశంకరాచార్యులమే.

టోల్ ప్లాజాల వద్ద ఇక ఆగక్కర్లేదు..

దిల్లీ: దేశంలోని జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద వాహనదారులు ఆగనవసరం లేకుండా త్వరలో ఓపెన్ టోల్ వ్యవస్థను అమలు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అధునాతన సాంకేతికతతో కూడిన ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే ప్రయాణికులు ఇకపై టోల్ ప్లాజాల వద్ద ఆగ నిమిషం కూడా వేచి ఉండాల్సిన అవసరం ఉండదని కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ సహాయ మంత్రి పీకే సింగ్ తెలిపారు. బుధవారం ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న ఫాస్ట్ సిస్టమ్ స్థానంలో అత్యంతపై టోల్ వ్యవస్థ లేదా ఓపెన్ టోల్ సిస్టమ్ అమలుకు సంబంధించిన ట్రయల్స్ కొనసాగుతున్నాయన్న ఆయన.. ఇది విజయవంతం కాగానే అమల్లోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ఈ నూతన వ్యవస్థ ద్వారా సామర్థ్యం మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గుతుందన్నారు. అలాగే, కి.మీల ఆధారంగా చెల్లింపులు చేయొచ్చని తెలిపారు.

ప్రస్తుతం అమలులో ఉన్న ఫాస్ట్ వ్యవస్థలో టోల్ ప్లాజా వద్ద వేచి ఉండే సమయాన్ని 47 సెకన్లకు తగ్గించగలిగామని.. ఆ సమయాన్ని 30 సెకన్ల కంటే తక్కువకు తగ్గించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఉపగ్రహ, కెమెరాలు వంటి సాంకేతికత ఆధారితంగా పనిచేసే ఈ నూతన టోల్ వ్యవస్థను ప్రస్తుత దిల్లీ-మీరట్ ఎక్స్‌ప్రెస్‌వేలో పైలట్ ప్రాజెక్టు కింద పరీక్షిస్తున్నట్లు చెప్పారు. "మీరు జాతీయ రహదారిపై ప్రవేశించినప్పుడు టోల్ ప్లాజా వద్ద మీ వాహన రిజిస్ట్రేషన్ ప్లేట్‌ను కెమెరా స్కాన్ చేసి డేటాను క్రోడీకరిస్తుంది. మీరు ప్రయాణించిన కి.మీ.లకు ధర్లీలు విధిస్తుంది. దెబ్బకొట్టే పాటు అన్ని రంగాల్లో ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలితంగానే ఇలాంటి పురోగతి సాధ్యమయ్యింది. దెబ్బ కమ్యూనికేషన్స్ రంగం అన్ని ఇతర రంగాలతో అనుసంధానమై ఉంది" అని మంత్రి తెలిపారు.

మరోవైపు, ఈ ఏడాది మార్చిలో దిల్లీలో సీసీఐ ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఇదే అంశంపై మాట్లాడిన విషయం తెలిసిందే. జాతీయ రహదారులపై టోల్ ఫీజు వసూలుకు జీపీఎస్- ఆధారిత వ్యవస్థను ఆరు మాసాల్లో తీసుకొస్తామని ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న టోల్ ప్లాజాల స్థానే పేటిని ఏర్పాటు చేస్తామన్న ఆయన.. పేటివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడంతో పాటు, ప్రయాణించిన దూరానికే ఫీజు వసూలు చేయడం పేలుపడుతుందన్నారు.

దక్షిణ మధ్య రైల్వే

దక్షిణ మధ్య రైల్వే యొక్క మంచుల ఇ-టెండరింగ్ సిస్టమ్ ద్వారా మాత్రమే టెండర్లు స్వీకరించబడును

www.eprocurement.gov.in ద్వారా సందర్శించండి

ఈ-టెండరు నోటీసు అవుసరమైన ప్రకటన (https://ireps.gov.in ద్వారా)

సీఈఈ/సీ-I/ఎసిఎ & సీఈఇ/సీ-V/ఎసిఎ & సీఈఇ/సీసి & సి/ఎసిఎ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, దక్షిణ మధ్య రైల్వే పరిధిలోనివారి వారు భారత రాష్ట్రపతి తరపున దిగువ తెలిపిన పనుల కొరకు క్రమంగా ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

ఎ.నెం: 01.ఐటీ నెం. : 33-సీఐఇ-సీ-ఎస్‌ఎస్-2023 తేదీ : 22/07/2023 పని పేరు : ఎసిఎఇ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ ప్రతిపాదన నందాల్ము మరియు దేశంచెర్ల. ప్రతిపాదన పాక్షాల, కృష్ణమ్మగోల మరియు బుగ్గినపల్లి సెక్షన్‌లలోని స్టేషన్‌లలో నుంచి కి.మీ. 258.0 నుండి కి.మీ. 295.0 వరకు గుంటూరు-గుంతకల్ డివిజన్ పరిధిలో ప్రతిపాదిత ట్రాక్ రెనువల్ అండ్ అప్-గ్రెడేషన్ ఆఫ్- డీజీ డబుల్‌లైన్ వేయుట, ఇసెంట్రాలో చేయుట మరియు పూర్తుల లంచ్ క్రాసింగ్‌లు చేయుట మరియు లింకింగ్ చేయుట. స్టేషన్ బ్యాలస్ట్ కిందగ్ మరియు దంపింగ్ మరియు ఇతర సృజనాత్మక పనులు. అంచనా విలువ: (రూ): 17,15,482.84 ధరావత్తు (రూ): 10,07,500.00 పూర్తి చేయు కాలము: 12 (పన్నెండు) నెలలు. తేదీ: 17/08/2023 15:00:00
ఎ.నెం: 02 ఐటీ నెం. : పిఎంఎస్-06-సీఐఇ-సీ-ఎస్‌ఎస్-2023 తేదీ: 25/07/2023 పని పేరు : ఎసిఇఎ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్- దక్షిణ మధ్య రైల్వే యొక్క నాందేడ్ డివిజన్ యందు ఎంజి మంత్రి జలీ స్టాక్ యొక్క రాంచీ కన్‌స్ట్రక్షన్ మరియు ప్రాసిక్ట్ మేనేజ్‌మెంట్ పాక్షాల వేయుట మరియు ఇంజనీర్ నియామకం (1.) లక్షాల్ మజారీ (కి.మీ. 685.750) & ఆకోట్ (కి.మీ. 697.300) అతర (కి.మీ. 11.55) మరియు (2) ఆకుర్తు (కి.మీ. 621.400) & తుకీయాధార్ ప్రతిపాదిత టోకాస పాయింట్ కంట (డీఎల్ ప్రాట్ టైగర్ రాక్స్ టైప్‌లు టైప్‌లు(కి.మ. 634.260) అతగా (కి.మ. 12.86) స్టేషను (కి-ఈ) నాందేడ్ దక్షిణ మధ్య రైల్వే యొక్క నాందేడ్ డివిజన్. అంచనా విలువ: (రూ): 1,70,86,526.40 ధరావత్తు (రూ): 2,35,400.00 పూర్తి చేయు కాలము: 24 (ఇరవై నాలుగు) నెలలు. తెరచు తేదీ: 04/09/2023 15:00:00
ఎ.నెం: 03 ఐటీ నెం. : 34-సీఐఇ-సీ-ఎస్‌ఎస్-2023 తేదీ : 28/07/2023 పని పేరు : ఎసిఎఇ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ మరియాపాలన్ మరియు కొత్తపల్లి స్టేషన్ యందు మూతన ట్రాక్‌లోక్ ట్రైన్ నిర్వాహం- (1) పిఆర్ఎస్ జత : 0004 నిర్దేశితములు ప్రస్తావన ఎక్స్‌క్లే ఇన్ పార్ట్‌మెన్, సైనర్ ర్రాడ్లిలు మరియు ఆర్యూమాకిల నిర్వాహం, ఆర్యూమకి లోకేషన్లు మరియు ర్రాడ్లి ప్రాంక్షిక్షన్ పనుల పర్లాల బద్ద పైటోఇల్‌లు పరిష్కు సీమాన్: 106800.00లం నుండి పీతాన్: 109550.00లం ప్రతిపాదిత సిసిల్ (ఎక్స్-ఇంగ్) స్టేషన్ యార్డు యందు మరియు ప్రతిపాదిత యార్డు యొక్క రిందువైపులా లప్తాక్‌లు నిర్మాణం. (2) ప్రతిపాదిత సిసిల్ (ఎక్స్-ఇంగ్) స్టేషన్ యార్డు యందు కొత్తగా ప్రతిపాదిత యార్డు యొక్క రిందువైపులా లప్తాక్‌లు నిర్మాణం చేయుట మరియు ప్రతిపాదిత ఇంటర్‌లాకింగ్ మార్పులు చేయుట. అంచనా విలువ: (రూ): 89,24,71,449.66 ధరావత్తు (రూ): 46,12,400.00 పూర్తి చేయు కాలము: 18 (పద్దెనిమిది) నెలలు. తెరచు తేదీ: 12/09/2023 15:00:00
ఎ.నెం: 04 ఐటీ నెం : 35-సీఐఇ-సీ-ఎస్‌ఎస్-2023 తేదీ : 28/07/2023 పని పేరు : ఎసిఎఇ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ : ప్రతిపాదిత పనిస్థలం మరియు ప్రతిపాదిత వేములవాడ స్టేషన్ జమ మహారాష్ట్రలోని మంచి రాజుకు మరియు ప్రతిపాదిత కొత్త ట్రాక్‌లోక్ ట్రైన్ టైప్‌లు కి.మ. 112.600 వర్ల మామీ వరకు మామ్యాలు పంతాలు వర్ల స్ట్రీ-కాంక్రీటు లంచ్ దీర్ఘ ప్రాతిక్షు ఉపాక్యు. దీర్ఘ ఎత్తులో ఉయాలు చేయుట మరియు ఇతరీ సంగర్ ఏర్ కన్‌స్ట్రక్షన్ కొరకు ఉపక్యుమెన్ట్ ఆగేని ఇతరులు ప్రతిపాదిత చేయుట. అంచనా విలువ: (రూ): 2,74,68,000.00 ధరావత్తు (రూ): 2,87,300.00 పూర్తి చేయు కాలము: 180 రోజులు తెరచు తేదీ: 22/08/2023 15:00:00
ఎ.నెం: 05 ఐటీ నెం : 36-సీఐఇ-సీ-ఎస్‌ఎస్-2023 తేదీ : 29/07/2023 పని పేరు : ఎసిఎఇ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్- దక్షిణ మధ్య రైల్వే యందు కొత్తగా ప్రతిపాదిత బిగింగా ప్లాట్‌ఫారం నెం.1 మరియు బిగింగా ప్లాట్‌ఫారం నెం.2 వద్ద ఎలివేటెడ్ కాంక్రీట్ ప్లాట్‌ఫారమ్ నిర్మాణం కొరకు పునాదుల తవ్వకం, ఆర్సీసీ పైర్ క్యాప్‌లు మరియు ఆర్సీసీ పైర్ కాలమ్‌లు నిర్మాణం చేయుట మరియు ఇతర సంబంధిత పనులకొరకు ఇ-టెండర్లు ఆహ్వానించడమైనది. ఎలివేటెడ్ కాంక్రీట్ ప్లాట్‌ఫారమ్ నిర్మాణం కొరకు పునాదుల తవ్వకం, ఆర్సీసీ పైర్ క్యాప్‌లు మరియు ఆర్సీసీ పైర్ కాలమ్‌లు నిర్మాణం చేయుట మరియు ఇతర సంబంధిత పనులకొరకు ఇ-టెండర్లు ఆహ్వానించడమైనది. అంచనా విలువ: (రూ): 13,56,10,775.59 ధరావత్తు (రూ): 8,28,100.00 పూర్తి చేయు కాలము: 08 (ఎనిమిది) నెలలు. తెరచు తేదీ: 05/09/2023 15:00:00
ఎ.నెం: 06 ఐటీ నెం : 37-సీఐఇ-సీ-ఎస్‌ఎస్-2023 తేదీ : 29/07/2023 పని పేరు : దక్షిణ మధ్య రైల్వే యందలి డీజిల్ లంచ్‌లోకోస్ (ఎసిఎ, సెక్షన్ ఇం & ఎసిఎఇ డీజిల్‌ఖాన) యొక్క ఎక్స్‌టీయర్ సిలిండర్ లైనర్‌లతో పాటుగా ఇన్‌స్టాల్ చేయుటకు మరియు

డెంగ్యూ నుంచి త్వరగా కోలుకోవాలంటే మీరు రోజూ తినే ఆహారంలో వీటిని చేర్చుకోండి

ఐరన్ మరియు ప్లేట్‌లెట్లను పెంచడంలో సహాయపడుతుంది. మీరు దీన్ని డెంగ్యూ జ్వరంలో తీసుకుంటే, ఇది ప్లేట్‌లెట్లను పెంచడంలో సహాయపడుతుంది మరియు డెంగ్యూ కారణంగా శరీరం యొక్క శక్తిని పునరుద్ధరిస్తుంది.

డెంగ్యూలో, రోగి శరీరంలోని ప్లేట్‌లెట్స్ వేగంగా పడిపోతాయి. డెంగ్యూలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం కూడా రోగి మరణానికి దారి తీస్తుంది. డెంగ్యూలో ప్లేట్‌లెట్స్‌ను పెంచే ఆహారపదార్థాలు తినడం ద్వారా రోగులు త్వరగా కోలుకుంటారు.

ఇది కాకుండా, మీరు డెంగ్యూ వ్యాధిలో నూనె మసాలాలు తినకపోతే, అది డెంగ్యూని మరింత తీవ్రతరం చేస్తుంది. మేము మీకు కొన్ని సులభమైన విషయాలను తెలియజేస్తున్నాము, వీటిని తీసుకోవడం ద్వారా మీరు డెంగ్యూ నుండి చాలా త్వరగా కోలుకోవచ్చు. డెంగ్యూ జ్వరం సమయంలో తినాల్సిన ఆహారాల జాబితాను ఇక్కడ చూద్దాం.

కొబ్బరి నీరు: డెంగ్యూ జ్వరంలో రోగి శరీరంలో నీటి కొరత లేకుండా చూడటం చాలా ముఖ్యం. డెంగ్యూ వ్యాధిలో కొబ్బరినీళ్లు తాగడం చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. దీన్ని తాగడం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది.

దానిమ్మ తినండి: దానిమ్మ రసం శరీరంలో విటమిన్ సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంతో పాటు ప్లేట్‌లెట్ల సంఖ్యను పెంచడంలో కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

బొప్పాయి ఆకు రసం తాగండి: బొప్పాయి ఆకులలో పుష్కలంగా విటమిన్ సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంతో పాటు ప్లేట్‌లెట్ల సంఖ్యను పెంచడంలో కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

పసుపు: క్రిమినాశక మరియు జీవక్రియ బూస్టర్ అయినందున, దీనిని డెంగ్యూ డైట్‌లో తప్పక చేర్చుకోవాలి.

నారింజ: ఆరెంజ్‌లో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. ఆరెంజ్ మరియు దాని రసం డెంగ్యూ చికిత్సలో చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

మేక పాలు: డెంగ్యూ జ్వరంలో ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడంలో మేక పాలు చాలా ప్రభావవంతంగా పరిగణించబడతాయి. అందుకే మేక పాలు ఇవ్వండి.

అల్లం-వెల్లుల్లి తినండి: డెంగ్యూ విషయంలో, అల్లం తప్పనిసరిగా ఆహారంలో చేర్చబడుతుంది, ఎందుకంటే ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీఆక్సిడెంట్ లక్షణాలు డెంగ్యూ జ్వరాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

ఉదయాన్నే ఈ లక్షణాలు ఎందుకో మీకు తెలుసా? ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉందని అర్థం

ప్రపంచవ్యాప్తంగా మరణాలకు క్యాన్సర్ రెండవ ప్రధాన కారణం. ఈ క్యాన్సర్‌లో చాలా రకాలు ఉన్నాయి. ఇది క్యాన్సర్ ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. క్యాన్సర్ అనేది శరీరంలోని కణాల అనియంత్రిత పెరుగుదలను సూచిస్తుంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, పురుషులు మరియు మహిళలు ఇద్దరినీ ప్రభావితం చేసే నిర్దిష్ట క్యాన్సర్లు ఉన్నాయి. వాటిలో, ఊపిరితిత్తులు, ప్రోస్టేట్, పెద్దప్రేగు, కడుపు మరియు కాలేయ క్యాన్సర్లు పురుషులను ఎక్కువగా ప్రభావితం చేసే క్యాన్సర్లు. అదే సమయంలో, రొమ్ము, పెద్దప్రేగు, ఊపిరితిత్తులు, గర్భాశయ మరియు థైరాయిడ్ క్యాన్సర్లు మహిళలను ప్రభావితం చేసే క్యాన్సర్లు.

కానీ పురుషులు మరియు మహిళలు ఇద్దరూ ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉన్నందున, ఈ రకమైన క్యాన్సర్‌తో చాలా జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం. ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించి చికిత్స తీసుకుంటే ప్రాణాలను కాపాడవచ్చని నిపుణులు చెబుతున్నారు.

ప్రజలను నిశ్శబ్దంగా చంపే వ్యాధి: ఊపిరితిత్తుల క్యాన్సర్ లక్షణాలను ముందుగా గుర్తించడం చాలా కష్టం. ఎందుకంటే ఈ లక్షణాలన్నీ మనం రోజూ ఎదుర్కొనే సాధారణ ఆరోగ్య సమస్యల లక్షణాలతో సమానంగా ఉంటాయి.నిపుణుల ప్రకారం, ఊపిరితిత్తుల క్యాన్సర్ అనేది ఒక ప్రాణాంతక వ్యాధి, ఇది ఒక వ్యక్తిని నిశ్శబ్దంగా చంపగలదు మరియు దాని ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనిపించవు.

అందుకే ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం కష్టం. మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్ శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించడం ప్రారంభించినప్పుడు మాత్రమే అది లక్షణాలను చూపడం ప్రారంభిస్తుంది. అయితే, ఊపిరితిత్తుల క్యాన్సర్ హెచ్చరిక సంకేతాలు ముందుగానే తెలిస్తే, చికిత్స చేయడం కొంచెం సులభం కాదా?

ఉదయం లక్షణాలు: ఎవరికైనా ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉంటే, వారు ఉదయం నిద్రలేవగానే కొన్ని హెచ్చరిక సంకేతాలను చూపుతుంది. అది మరియు ఆ లక్షణాలు ఉదయం లేవగానే కనిపిస్తాయి. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే, అది చాలా తీవ్రమైన దశలో మాత్రమే నిర్ధారణ అవుతుంది. ఇప్పుడు ఉదయం పూట ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో చూద్దాం, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

1. జ్వరం: ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్న రోగులు తరచుగా జ్వరంతో ఉదయం మేల్కొంటారు. సాధారణంగా శరీరంలో ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు జ్వరం వస్తుంది. మరియు ఉదయం పూట నిరంతరం జ్వరం అనిపిస్తే, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. ఈ సందర్భంలో, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

2. విపరీతమైన చెమట: ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క హెచ్చరిక సంకేతాలలో ఒకటి నిద్రిస్తున్నప్పుడు విపరీతంగా చెమటలు పట్టడం మరియు ఉదయం మేల్కొన్న తర్వాత విపరీతమైన చెమటను అనుభవించడం.

ఎందుకంటే శరీరం వేడెక్కినప్పుడు, శరీరాన్ని చల్లబరచడానికి ఎక్కువ చెమట పడుతుంది. కాబట్టి మీరు ఎటువంటి కారణం లేకుండా ఈ రకమైన లక్షణాన్ని ఎదుర్కొంటుంటే, వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి.

3. నిరంతర పొడి దగ్గు: మీరు కఫం లేకుండా 3 వారాల కంటే ఎక్కువ పొడి దగ్గును అనుభవిస్తే, అది మంచి సంకేతం కాదు. ఇది ఇలా ఉంటే ఊపిరితిత్తుల్లో క్యాన్సర్ కణాలు పెరుగుతున్నాయని అర్థం, వెంటనే వైద్యులను సంప్రదించాలి.

ఊపిరితిత్తుల క్యాన్సర్ వల్ల వచ్చే దగ్గు సాధారణంగా పొడి దగ్గు. దేశ ప్రకారం, ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులలో కనీసం 65 శాతం మంది ఈ రకమైన పొడి దగ్గును కలిగి ఉన్నారు. కాబట్టి పొడి దగ్గును పెద్దగా పట్టించుకోకండి.

4. ఛాతీ కఫం ఛాతీ కఫం: ఉత్పత్తి ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క 4వ అతి ముఖ్యమైన హెచ్చరిక సంకేతం. ఇది రక్తంతో కలిసిన మందపాటి శ్లేష్మం కూడా. కాబట్టి మీరు ఈ రకమైన లక్షణాలను ఎదుర్కొంటుంటే, అలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించండి.

పైన ఇవ్వబడిన నాలుగు లక్షణాలు ప్రాణాంతక ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క హెచ్చరిక సంకేతాలు. మీరు ఉదయం నిద్రలేవగానే ఈ లక్షణాలు కనిపిస్తే, మీకు ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలి.

కళ్లకింద డార్క్ సర్కిల్స్ వస్తున్నాయా.. అయితే ఆలస్యం వద్దు, ఈ చిట్కాలు పాటించండి!

కాస్త నిద్ర తక్కువైనా, తరచుగా పార్లు, ల్యాప్ టాప్ లు, ట్యాబులు, టీవీలు చూస్తూ ఉండడం వల్ల కళ్ల కింద డార్క్ సర్కిల్స్ వస్తుంటాయి. ఈ మధ్య కాలంలో అయితే చిన్నపిల్లల దగ్గర నుంచి పండు ముసలి వాళ్ల వరకు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వాడకం ఎక్కువ అయింది. దీంతో చాలా మందికి డార్క్ సర్కిల్స్ వస్తున్నాయి. వీటి వల్ల మొహం అంతా అందవిహీనంగా మారుతుంది. అలాగే అనారోగ్య సమస్యలు ఎక్కువైనా ఇలా కళ్లకింద నల్లని వలయాలు ఏర్పడతాయని నిపుణులు సూచిస్తున్నారు.

తగినంత నిద్రపోకపోవడం, నీరు తాగకపోవడం, కళ్లను తరచుగా రుద్దడం, జన్యుశాస్త్రి కారణం అని చెప్పవచ్చు. నల్లని వలయాలకు కారణాలు తెలిస్తే వాటిని నివారించుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సమర్థవంతంగా చికిత్స చేసుకునేందుకు చక్కటి మార్గం లభించినట్లే. అందుకే మీ జీవన శైలిని మార్చుకుంటే కంటి కింది డార్క్ సర్కిల్స్ ను ఈజీగా తొలిగించుకోవచ్చు. కాబట్టి మీ జీవన శైలిలో మార్పులు చేసుకోవడం మరింత మంచిది. అలాగే ఈ చిట్కాలు పాటిస్తే కచ్చితంగా డార్క్ సర్కిల్స్ ను తగ్గించుకోవచ్చు.

కీరదోసతో డార్క్ సర్కిల్స్ కు చెక్: కళ్లకింది డార్క్ సర్కిల్స్ ను నివారించడంలో కీరదోస కీలక పాత్ర పోషిస్తుంది. కీరదోసకాయ మంచి ఆస్ట్రిజెంట్. అలాగే స్కిన్ టోనర్ కూడా. కీరదోసను స్లైస్ గా కట్ చేసు కళ్ల మీద పెట్టుకోవాలి. ఇలా రోజుల్ రెండు మూడు సార్లు పెట్టుకుంటూ ఉంటే కళ్లకు విశ్రాంతిని ఇచ్చి డార్క్ సర్కిల్స్ ను తగ్గిస్తుంది.

తరచుగా నీళ్ళు తాగాలి: ప్రతి రోజూ శరీరానికి తగినంత నీటిని తాగడం వల్ల నల్లని వలయాలు ఎొక్కిడ్ గా తొలగిపోతాయి. కళ్ల కింద మచ్చలను నివారించడంలో సులభమైన రెమిడీ ఇది. ఇది మీ చర్మాన్ని హైడ్రేట్ లో ఉంచి డార్క్ సర్కిల్స్ తో పోరాడుతుంది. సర్పతిలగా మచ్చలు పోయి మొహం కాంతివంతంగా తయారు అవుతుంది.

తగినంత నిద్ర పోవాలి: చాలా మందికి సరిపడా నిద్రలేక కళ్ల కింద నల్లటి మచ్చలు వస్తుంటాయి. అయితే వీటిని తగ్గించుకోవాలి అనుకుంటే రోజుకు 7 నుంచి 8 గంటలు నిద్ర పోవాలి. నిద్ర బాగా పట్టేందుకు చేసుకోవాల్సిన అన్ని ఏర్పాట్లను చేసుకోవాలి. ముఖ్యంగా ఫోన్లు, ల్యాప్ టాప్ లు వంటి వాటిని పక్కన పెట్టేయాలి. బెడ్ మీదకు వెళ్లాక నిద్ర తప్ప మరొకటి ఉండకూడదు.

టమోటోతో ఇలా ట్రై చేసి చూడండి: టమోటాల్లో చర్మం రంగును మరింత పెంచడానికి ఉపయోగపడే అనేక కారకాలు ఉంటాయి. అందుకే మీరు ఒక టెంచా టమోటా గుజ్జు, టెంచా నిమ్మరం మిక్స్ చేసి డార్క్ సర్కిల్స్ పై అప్లై చేయాలి. కొన్ని నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఫలితంగా నల్లటి వలయాలు త్వరలోనే మటుమాయం అయిపోతాయి.

బాదం నూనెతో మసాజ్: బాదాం నూనె న్యాచురల్ ప్రొడక్ట్. ఇది చర్మ సౌందర్యాన్ని కాపాడేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. నల్లటి వలయాలు ఉన్న వాళ్లు.. వీటిని తొలగించుకోవడానికి బాదాం నూనెతో తరచుగా మసాజ్ చేయాలి. కళ్ల చుట్టూ మసాజ్ చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. రాత్రంతా నూనెను ఇలాగే ఉంచుకొని ఉదయమే గోరు వెచ్చటి నీటితో కడిగేయాలి. ఆ తర్వాత మొత్తటి బట్టతో మొహం తుడుచుకోవాలి. వారం రోజులు ఇలా చేశారంటే మచ్చలు పోవడం గ్యారెంటీ.

జుట్టు తెల్లబడకుండా ఉండటం మీ చేతుల్లోనే..

చిన్న వయస్సులో జుట్టు తెల్లబడటం అనేది ఇటీవల కాలంలో సర్వసాధారణం అయింది. చాలామందిలో ఈ సమస్య కనిపిస్తోంది. ఒకసారి జుట్టు తెల్లబడ్డాక చేయడానికి పెద్దగా ఏమీ ఉండదు కానీ తెల్ల జుట్టు రాకముందే లైఫ్ స్టైల్ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు కొన్ని ఉంటాయి. అవేంటి అనేది ఇప్పుడు చూద్దాం రండి.

మంచి పోషకాహారం : ప్రతీ రోజూ విటమిన్స్, మినెరల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉండి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలి. ఆకుకూరలు, గ్రీన్ వెజిటబుల్స్, సీడ్స్, నట్స్, చేపలు, జుట్టుకి మేలు చేసే పండ్లు తినాలి.

విటమిన్ B12 : విటమిన్ B12 అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. అవేంటంటే.. కోడి గుడ్డు, పాల ఉత్పత్తులు, పప్పు ధాన్యాలు వంటి పొష్టికాహారం తీసుకోవాలి. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే.. జుట్టు తెల్లబడటానికి విటమిన్ 12 లోపం అనేది ఒక ప్రధాన కారణం అనే విషయం తెలిసిందే.

మానసిక ఒత్తిడి : తీవ్రమైన ఒత్తిడి అనేది చిన్న వయస్సులో జుట్టు తెల్లబడటానికి ఒక కారణంగా నిపుణులు చెబుతుంటారు. అందుకే మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు మెడిటేషన్, యోగా చేయండి. లేదంటే డీప్‌గా శ్వాస తీసుకుంటూ మానసిక ఒత్తిడిని తగ్గించుకోండి. ఏ పైనంత వరకు రిలాక్స్ అవ్వడానికే ప్రయత్నించండి.

స్మోకింగ్ చేస్తున్నారా ? స్మోకింగ్ అనేది కేవలం గుండెపైనే కాదు.. చిన్న వయస్సులో జుట్టు తెల్లగా అవడానికి ముఖ్య కారణాల్లో ఇది కూడా ఒకటి. అందుకే పొగ తాగే అలవాటుకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

నీళ్లు ఎక్కువగా తాగాలి : నీళ్లు ఎక్కువగా తాగే అలవాటు చేసుకోవాలి. నీళ్లు తక్కువ తాగితే మీ తలపై మాడు పొడిబారిపోయి జుట్టు పెరుగుదలపై ప్రభావమే చూపడమే కాకుండా ఉన్న జుట్టును తెల్లగా మార్చుతుంది. అందుకే నీళ్లు సమృద్ధిగా తాగాలి.

జుట్టుపై ప్రయోగాలు మానుకోవాలి : కొంతమందికి జుట్టుపై తరచుగా ప్రయోగాలు చేసే అలవాటు ఉంటుంది. జుట్టుకు కలర్ చేయడం, వేడి పేసి జుట్టును స్ట్రైల్ గా వంగేలా చేయడం, అత్యధిక రసాయనాలను జుట్టుకు పట్టించడం, గట్టిగా లాగిపెట్టి జుట్టు వేసుకోవడం వంటి వాటికి దూరంగా ఉండాలి. ఇవన్నీ మీ జుట్టును పెరగనివ్వకుండా అడ్డుకోవడమే కాకుండా సహజమైన రంగును కోల్పోయేలా చేస్తాయి అని మర్చిపోవద్దు.

సూర్య రష్మి ప్రభావం : నేరుగా సూర్య రష్మి తగిలినప్పుడు సోకే యూవీ కిరణాలు జుట్టును పాడు చేస్తాయి. అందుకే ఎండలో పని చేయాల్సి వచ్చినప్పుడు క్యాప్ ధరించడం లేదా జుట్టును ఏదైనా గుడ్డతో కవర్ చేసుకోవడం అలవాటు చేసుకోండి.

మాడుకు మసాజ్ : మాడుకు మసాజ్ చేసినప్పుడు బ్లడ్ సర్యూలేషన్ మెరుగుపడుతుంది. మాడులో రక్త ప్రసరణ సరిగ్గా ఉంటే, అది జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది.

సహజ పద్ధతిలో హెయిర్ కేర్ : జుట్టుకు సహజ పద్ధతిలో సంరక్షణ తీసుకోవాలి. జుట్టుకు హాని చేసే రసాయనాలను జుట్టుకు ఉపయోగించొద్దు.

హెయిర్ కేర్ స్పెషలిస్టును సంప్రదించండి : చిన్న వయస్సులోనే జుట్టు తెల్లబడటం, లేదా జుట్టు ఊడటం వంటి పరిణామాలు మీకు అందోళన కలిగిస్తున్నాయా.. అలాంటప్పుడు సొంత వైద్యంతో సమయం వృథా చేయకుండా హెయిర్ కేర్ స్పెషలిస్టుని సంప్రదించండి.

పుట్టగొడుగులతో ప్రయోజనాలే కాదు, ప్రాణాంతకం కూడా.. పరిమితి దాటిందంటే ఇక అంతే

ఆరోగ్యానికి ప్రయోజనకరమైన పుట్టగొడుగుల్లో అధిక ఫైబర్, తక్కువ కేలరీలు ఉంటాయి. ఇంకా వీటిల్లో విటమిన్ బి, డి, కాపర్, పొటాషియం, ఐరన్, సెలీనియం వంటివి కూడా సమృద్ధిగా ఉంటాయి.

ఈ కారణంగా పుట్టగొడుగుల ఎముకలను దృఢంగా చేయడంతో పాటు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి. వీటిలోని యాంటీఆక్సిడెంట్లు బరువు తగ్గడంలో, కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో కూడా ఉపయోగపడతాయి.

అయితే పుట్టగొడుగుల్లో పుష్కలంగా ఉన్నందున వీటిని మితంగా తీసుకోవడమే ఆరోగ్యానికి మంచింది. లేదంటే శరీరంలో పోషకాల అసమతుల్యత ఏర్పడి ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది. ఈ క్రమంలో ప్రాణాంతక పరిస్థితిగా కూడా పరిణమించవచ్చు. ఇంకా నిపుణులు ప్రకారం కొన్ని పుట్టగొడుగులలో రాఫినోస్, మన్నిటోల్ వంటి జీర్ణక్రియపై ఒత్తిడి పెంచే పిండి పదార్థాలు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులోకి ప్రవేశించి గ్యాస్ట్రిక్ సమస్యలు ఎదురయ్యేలా చేస్తాయి.

ఇంకా పుట్టగొడుగులను నిత్యం తీసుకునేవారిలో మానసిక ఆరోగ్యం స్థిమితంగా ఉండదని, వారు తరచూ భయం, ఆందోళనను ఎదుర్కొంటారని నిపుణులు చెబుతున్నారు.

అలాగే పుట్టగొడుగులను అమితంగా తీసుకోవడం వల్ల ఏకార, విపరీతమైన ఆవలింత సమస్యలు ఎదురవుతాయి.

కడుపులో, గుండెల్లో మంటగా ఉందా.. దాల్చిన చెక్కతో ఇలా చేస్తే సత్వర ఉపశమనం

దాల్చినచెక్క ఆహారం రుచిని పెంచడంతోపాటు.. సువాసన అందించే మసాలాగా పేరుగాంచింది. అలాగే ఇది అధిక వేడి వల్ల కలిగే కడుపు నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. మసాలా ఆహారాలు, అర్ధరాత్రి భోజనం, గ్యాస్ట్రిక్ అల్సర్ వంటి వివిధ కారకాలు కడుపులో వేడిని కలిగిస్తాయి. తనిఖి చేయకుండా వదిలేస్తే, ఇది అసిడిటీ, జీర్ణ సమస్యలకు దారితీస్తుంది.

దాల్చిన చెక్క ప్రత్యేకమైన లక్షణాలను కలిగి ఉంది. ఇది కడుపు వేడిని ఎదుర్కోవడానికి, మొత్తం జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి అద్భుతమైన ఆహారంగా చేస్తుంది. ఇది ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపించే సామర్థ్యం జీర్ణక్రియకు సహాయపడుతుంది. అలాగే గ్యాస్, ఆమ్లత్వం ఏర్పడకుండా చేస్తుంది. దాల్చిన చెక్క ప్రీబయోటిక్ లక్షణాలు ప్రయోజనకరమైన బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి.

దాల్చినచెక్క ప్రయోజనాలను పొందేందుకు ఆహారంలో చేర్చడానికి అనేక మార్గాలు ఉన్నాయి..

ఆల్లం-దాల్చిన చెక్క డికాషన్: గారుచెచ్చిన నీటిలో అల్లం, దాల్చినచెక్క కలపండి. కడుపుని ఉపశమనం చేస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

దాల్చినచెక్క టీ: బరువు తగ్గడంలో పాటు అపారమైన ఆరోగ్య ప్రయోజనాల కోసం సాధారణ టీకి బదులుగా డికాషన్ చేసిన దాల్చిన చెక్కను తాగండి.

దాల్చిన చెక్క పాపికేకులు: దాల్చినచెక్క, గోధుమ పిండితో చేసిన ఆరోగ్యకరమైన పాపికేకులను తయారు చేసుకోసుని తినవచ్చు.

దాల్చిన చెక్క కుకీలు: దాల్చిన చెక్క ఆధారిత కుక్కీలతో మీ టీ టైమ్‌ని హెల్తీగా చేసుకోండి.

మీ ఆహారంలో దాల్చిన చెక్కను చేర్చుకోవడం వల్ల కడుపు నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మెరుగైన జీర్ణక్రియ శ్రేయస్సుకు దోహదం చేస్తుంది. కాబట్టి, దాల్చిన చెక్కను మీ ఆహారంలో చేర్చుకోండి. ఆరోగ్యంగా ఉండండి.

భోజనం చేసిన వెంటనే నీళ్లు తాగడం సరైనదేనా?



మన శరీరానికి తాగునీరు ఎంత ముఖ్యమో మనందరికీ తెలుసు. అయితే తిన్న వెంటనే నీళ్లు తాగడం సరైనదా..?కదా? అది సరియైనదా తప్పా అనేది మీరు తిన్నదానిపై ఆధారపడి ఉంటుంది. పండ్లు, కూరగాయలు తిన్న తర్వాత నీరు తాగటం ప్రయోజనకరంగా ఉంటుంది. పండ్లు, కూరగాయలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మిమ్మల్ని హైడ్రేట్ గా ఉంచడానికి, టాక్సిన్స్ ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. పుచ్చులంగా నీరు తాగడం వల్ల మీ జీర్ణవ్యవస్థ ద్వారా మీ శరీరం అంతటా ఫైబర్‌ను తరలించడంలో సహాయపడుతుంది. మనం తినే ఆహారం ద్వారా మన శరీరానికి పోషకాలు అందడం భాయం. అయితే జామ, అరటి, యాపిల్ వంటి కొన్ని పండ్లను తిన్న వెంటనే నీళ్లు తాగకూడదంటున్నారు.

పిండి పదార్థాలు తిన్న వెంటనే నీరు తాగవద్దు: బ్రెడ్, పాస్తా, బంగాళదుంపలు వంటి పిండి పదార్థాలు తిన్న వెంటనే నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిది కాదు. భోజనంతో పాటు నీరు ఎక్కువగా తాగడం వల్ల కూడా అజీర్ణం ఏర్పడుతుంది. ఏది ఆరోగ్యానికి మంచిది కాదు.

హెవీ, స్పైసీ ఫుడ్ తిన్న వెంటనే చల్లటి నీరు తాగడం మానుకోండి: తిన్న వెంటనే చల్లటి నీరు తాగడం వల్ల జీర్ణక్రియపై హానికరమైన ప్రభావం ఉంటుంది. చల్లటి నీరు జీర్ణవ్యవస్థను షాక్ చేస్తుంది. ఇది జీర్ణక్రియ ప్రక్రియను నెమ్మదిస్తుంది. మీ శరీరం ఆహారం నుంచి పోషకాలను గ్రహించడం కష్టతరం చేస్తుంది. అందుకే మీరు చల్లటి నీరు తాగాలనుకుంటే భోజనం చేసిన అరగంట తర్వాత తాగండి.

హెవీ ఫుడ్ తిన్న తర్వాత హెర్బల్ టీ తాగాలి: మీరు మంచి జీర్ణక్రియ, హైడ్రేటెడ్ గా ఉండటానికి పరిష్కారం కోసం చూస్తున్నట్లయితే, మీరు భోజనం తర్వాత హెర్బల్ టీని తీసుకోవాలి. అల్లం, పుదీనా, చమోమిలే వంటింటి మూలికలతో చేసిన టీలు జీర్ణక్రియకు సహాయపడతాయి. మంటను తగ్గించడంలో ప్రయోజనకరంగా ఉంటాయి. మీరు ఎంత హెవీగా, స్పైసీగా తిన్నా, వేడి వేడి హెర్బల్ టీ తాగడం వల్ల మీ శరీరం, మనస్సు ప్రశాంతంగా ఉంటాయి. అలాగే, ఇది జీర్ణక్రియ ప్రక్రియను చక్కగా ఉంచుతుంది .శరీరానికి విశ్రాంతి కూడా లభిస్తుంది.

మెడికల్ మాఫియా హబ్‌గా ఆంధ్ర ప్రదేశ్

పాడేరు, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మెడికల్ మాఫియాకు హబ్బుగా తయారయిందని మెడికల్ మాఫియాను నియంత్రించవలసిన ప్రభుత్వం అధికారులే బందించుకు అలవాటు పడి మెడికల్ మాఫియాని పెంచి పోషిస్తున్నారని అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మువ్వల లక్ష్మణరావు విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెడికల్ మాఫియా ఆగడాల రోజురోజుకీ పెచ్చు మీరిపోతున్నాయని నారికరం మందులను ఒకే రకమైన పేర్లతో అక్షరాలు మార్చి పది రూపాయల విలువ చేసే ముందులను వంద రూపాయలకు అమ్మకం చేస్తున్నారని ఆదివిధంగా హాస్పిటల్స్ యాజమాన్యాలు డాక్టర్ల క్లినిక్స్, స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ల పేర్లతో ప్రజల రక్తాన్ని జలగల్లా పట్టిపీడిస్తున్నాయని అవసరం లేకపోయినా అనేక రకాల టెస్టుల పేర్లతో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వేలాది రూపాయలు దండుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ధరల పట్టిక పెట్టవలసి ఉండగా నిబంధనను కాలరాసి 200 రూపాయల టెస్టును 2000 రూపాయలకు చేయడంతో పాటు మా దగ్గరే టెస్టులు చేపించుకోవాలి, మా దగ్గరే మందులు కొనాలి అంటూ ఫార్మా కంపెనీల నుండి ఏజెన్సీల నుండి ఎక్కువ కమిషన్ వచ్చేటటువంటి మందులను మాత్రమే విక్రయిస్తూ సుప్రీంకోర్టు మరియు కేంద్ర ఆరోగ్య శాఖ ఇచ్చినటువంటి గైడ్లైన్సులు పక్కనపెట్టి ఎక్కువ డోస్ ఉన్నటువంటి మందులను అమ్మడంతో పాటు ప్రాణభీతితో హాస్పటల్స్ వచ్చిన పేద ప్రజల ఆశని అవకాశంగా తీసుకుని రక్తం దగ్గర నుండి అన్ని రకాలుగా దోపిడీ చేస్తున్నారని అన్నారు.

కొన్ని హాస్పిటల్స్ డాక్టర్లు కుమ్మక్కయి పేద ప్రజల అమాయకత్వాన్ని బలహీనతను సొమ్ముగా చేసుకుని డబ్బు ఆశ చూపించి అనధికారికంగా అవయవాలను అమ్ముతూ లక్షలాది రూపాయలు ధనార్జన దేంగా సిండికేట్ అయి పనిచేస్తున్నారని పత్రికాముఖంగా మీడియా ద్వారా తెలుసుకున్నామని అన్నారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నియంత్రించవలసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హాస్పిటల్స్ ల్యాబ్లు, మెడికల్ షాపుల యాజమాన్యాలు ఇచ్చే లంచాలకు కక్కుర్తి పడి ప్రజల జీవితాలను గాలికి వదిలేస్తున్నారని పర్యవేక్షణ పూర్తిగా విఫలమైందని మెడికల్ మాఫియా రాష్ట్ర ప్రభుత్వాన్ని శాసించే స్థాయిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

మెడికల్ మాఫియా నియంత్రించాలని కోరుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే విధంగా కరపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు.

ఎప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ మాఫియా ఆగడాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ నాయకులు బి పెంటారావు , రామ్ముర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 3న రాష్ట్ర మన్యం బంద్

అరకులోయ, (విశాఖ సమాచారమ్): ఆగస్టు 3న జరగబోయే రాష్ట్ర మన్యం బందుకు గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ విలేకరి సమావేశంలో మాట్లాడుతూ మణిపూర్ లో ఆదివాసులు జరుగుతున్నటువంటి మారణకాండకు వ్యతిరేకంగా జరుగుతున్నటువంటి ఈ బందుకు ప్రజానికమంతా ఈ బందులో పాల్గొని విజయవంతం చేయాలని మరియు ఆదివాసీలకు హక్కుగా ఉన్నటువంటి జీవో నెంబర్ 3ని చట్టబద్ధం చేయాలని మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆసెంబ్లీలో బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానం చేసింది ఆ తీర్మానాన్ని రద్దు చేయాలని రేపు ఈ బంద్ జరుగుతుంది అంతేకాకుండా మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీలకు రక్షణ కల్పించాలని మహిళలపై అత్యాచారాలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆదివాసీ సంఘాలు మరియు డి ఎల్ వో ఎస్ ఎఫ్ ఐ గిరిజన మహిళా సంఘాలు ఈ బంధు పిలుపునిచ్చాయని ఆయన అన్నారు అందువల్ల గిరి ప్రజలు ఈ బందును జయప్రదం చేయపలసిందిగా కోరారు

గర్భిణీలు, బాలింతలకు ఇంటింటికి రేషన్ పంపిణీ

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ - వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమం క్రింద గర్భవతులు, బాలింతలకు ఇంటింటికి రేషన్ పంపిణీ జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తెలిపారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వై.ఎస్. ఆర్ సంపూర్ణ పోషణ - ఇంటింటికి కిట్ల పంపిణీ చేసే (టేక్ హోం రేషన్) కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, పిల్లలు పోషకాహార లోపం, రక్తహీనతతో బాధపడకుండా అంగన్వాడీ కేంద్రాలు ద్వారా పోషకాలతో కూడిన బలవర్ధకమైన సంపూర్ణ పోషక ఆహారాన్ని అందించడమే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు చిన్న వయసులోనే పునాది వేసే క్రమంలో అంగీడీ సేవలలో విప్లవాత్మక మార్పులను ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆయన చెప్పారు. తల్లులు ఆరోగ్యంగా ఉండి సరైన బరువుతో ఉండే పిల్లలకు జన్మనివ్వాలని, తల్లి, బిడ్డ క్షేమంగా ఉండాలని ఆయన ఆకాక్షించారు. పిల్లల పోషకాహార లోపం వారితో పాటు వారి కుటుంబాలకు కూడా కష్టం, నష్టం కలిగిస్తుందని చెప్పారు. పోషకాహార లోపంతో తల్లుల్లో రక్తహీనత నివారణ కూడా మన ముందున్న సవాలని, వీటిని అధిగమించే ప్రయత్నంలో అంగన్ వాడీల ద్వారా అందించే పౌష్టికాహార పథకాల్లో సమూల మైన మార్పులతో తీసుకురావడం జరిగిందని అన్నారు. ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మను ఇచ్చుటకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారంను "మీరే తినాలని" ఆయన కోరారు.

గర్భిణీలు, బాలింతలకు ఇంటింటికి పంపిణీ చేసే (టేక్ హోం రేషన్) వై.ఎస్. ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్ కిట్లలో 3 కిలోల బియ్యం, కిలో పప్పు, అర లీటరు నూనె, 25 గుడ్లు, ఐదు లీటర్ల పాలు, అర కిలో బెల్లం, కిలో రాగి పిండి, అర కిలో వేరుశనగ చిక్కి, రెండు కిలోల మల్టీగ్రెన్ అట్టా, అర కిలో ఎండు ఖర్జూరం., వై.ఎస్. ఆర్ సంపూర్ణ పోషణ కిట్లలో 3 కిలోల బియ్యం, కిలో పప్పు, అర లీటరు నూనె, 25 గుడ్లు, ఐదు లీటర్ల పాలు, పావు కిలో బెల్లం, రెండు కిలోల రాగి పిండి, పావు కిలో వేరుశనగ చెక్కి, కిలో అటుకులు, పావు కిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ గౌరి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలలో రక్తహీనతను తగ్గించడం, తక్కువ బరువుతో పుట్టే పిల్లల సంఖ్యను తగ్గించడం, తల్లులు, పిల్లల్లో పోషణ స్థాయిని మెరుగుపరచడం, ప్రీస్కూలుకు హాజరయ్యే పిల్లల శాతాన్ని పెంచడం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ - వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకం లక్ష్యంగా అన్నారు. టేక్ హోమ్ రేషన్ (టీహెచ్ ఎర్) క్రింద 5608 మంది గర్భవతులు, 5136 మంది బాలింతలు, 10,744 మంది 7 నుండి 36 నెలల పిల్లలు వెరసి 23,812 మంది లబ్ధిపొందు తున్నారని చెప్పారు. ఎఫ్.ఆర్.ఎస్ యాప్ లో గర్భిణీలు, బాలింతలు విధిగా నమోదు కావాలని ఆమె స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 93 శాతం మంది నమోదు అయ్యారని ఆమె తెలిపారు. నెలలో మొదటి శుక్ర వారం, మూడవ శుక్ర వారం ఇంటింటికీ కిట్లు పంపిణీ జరుగుతుందని ఆమె వివరించారు. అంగన్వాడీ కేంద్రం పద్ధనే వేడి ఆహారం కావాలని ఎక్కువ మంది కోరితే దానిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతం నిర్వహించి, ఆశీర్వదించి చీర, పండ్లు, కిట్లను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం. దేవుళ్ల నాయక్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆర్. శివ ప్రసాద్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

74 వ వార్డులో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న వంశీ రెడ్డి

గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 74 వ వార్డు పరిధి సిద్ధేశ్వరం గ్రామం తోటదొడ్డి ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను 74వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వినర్ తిప్పల వంశీ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రహరీ గోడ నిర్మాణానికి అలాగే డ్రైనేజ్ నిర్మాణానికి గత మాసంలో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. తను వార్డులో శంకుస్థాపన చేసిన పనులన్ని 90 శాతం పూర్తి జరిగాయని మిగిలిన పనులను కూడా యుద్ధ ప్రాతిపదికలో పూర్తి చేయడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే ఇక్కడ జరుగుతున్న ప్రహరీ గోడ నిర్మాణంలో కానీ ఏర్పాటు చేయడం గానీ నిర్లక్ష్యం వహించవద్దని సంబంధిత కాంట్రాక్టర్లకు తెలియజేశారు. ఇంకా వార్డులో ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వాటిని కూడా సత్వరమే పరిష్కరించే విధంగా కృషిచేసి వార్డును సంపూర్ణ అభివృద్ధిలో నడిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధేశ్వరం తోటదొడ్డి ప్రాంతవాసులు పుణ్యాత రెడ్డి, దల్లిఅప్పారావు, సతీష్ రెడ్డి, గ్రామ పెద్దలు, ఆలయకమిటీలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

ఫోన్ ఎక్కువగా వాడుతుందని మందలించిని తల్లిదండ్రులు

కేబుల్ బ్రిడ్జిపై నుండి దూకిన బాలిక



ఫోన్ ఎక్కువగా వాడద్దు అని తల్లి మందలించింది మనస్తాపంతో మాదాపూర్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జిపై నుండి దూకి ఆత్మహత్య ప్రయత్నం చేసింది ఓ..బాలిక మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. వెంటనే సమాచారం అందుకున్న లేక్ పోలీసులు క్షణాల్లో బాలిక ను కాపాడారు.మెరుగైన చికిత్స కోసం బాలిక ను స్థానికంగా ఉన్న ఓ ఆసుపత్రికి తరలించారు..ప్రస్తుతం బాలిక ఆరోగ్యం నిలకడగా ఉంది. KPHB పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే బాలిక, ప్రస్తుతం ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం Bi.P.C చదువుతోంది. బాలిక తన మొబైల్ ఫోన్‌ను ఎక్కువగా ఉపయోగిస్తుండడం మరియు ఇన్‌స్టాగ్రామ్‌లో చాటింగ్ చేయడం గమనించిన తల్లి దండ్రులు మందలించడం తో ఆత్మహత్యయత్నం చేసుకుంది. బాలిక ను కాపాడిన సెల్ ఫోన్ సిగ్నల్..

అంతకు ముందు తమ కూతురు కనిపించడం లేదని తలిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు.అయితే ఇక్కడ బాలిక తనతో పాటు తీసుకెళ్లిన మొబైల్ ఫోన్ ఏ తనని రక్షించింది. తమ కూతురు వాడుతున్న మొబైల్ నంబర్ ను పోలీసులకు ఇచ్చారు బాలిక తల్లిదండ్రులు..వెంటనే నెంబర్ ట్రేసింగ్ లో పెట్టారు పోలీసులు..బాలిక ఫోన్ దుర్గం చెరువు దగ్గరకి రాగానే ఆఫ్ కావడంతో వెంటనే దుర్గం చెరువు లేక్ పోలీసులకు సమాచారం ఇచ్చారు kphb పోలీసులు..కేబుల్ bridge పైన ఉన్న సీసీ కెమెరాల ద్వారా బాలిక దుర్గంచెరువు లో దూకినట్టు గుర్తించారు.. వెంటనే లేక్ పోలీసులు స్పందించడం తో బాలిక ప్రాణాలు కాపాడగలిగారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా టేక్ హోం రేషన్

జాయింట్ కలెక్టర్ ఎం నవీన్

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా టేక్ హోం రేషన్ (టీహెచ్ఆర్) కింద నరకులు పంపిణీకి కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ నమావేశ మందిరంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్ ప్రారంభించారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, ఆరేళ్ల లోపు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కు ప్రభుత్వం పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇంటికే అందజేసిన ఈ నరుకులు సక్రమంగా వినియోగానికి నోచుకోలేదు. దీంతో అంగనవాడీ కేంద్రాల్లోనే వండి, పథ్ధించే విధానం అమలు చేశారు. పలు కారణాలతో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి తిని వెళ్లే వారి సంఖ్య తగ్గుతోందని గుర్తించిన ప్రభుత్వం నర్వే చేపట్టింది. ఇంటికే నరకులు పంపిణీ చేయాలని అధిక శాతం మంది కోరడంతో టేక్ హోం రేషన్ ప్రారంభించాలని నిర్ణయించిందన్నారు. అక్రమాలకు తావు లేకుండా ఫేస్ రికగ్నైజేషన్ సిస్టమ్ (ఎఫ్‌ఆర్‌ఎస్) ద్వారా నరకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆరు నెలల నుంచి మూడేళ్ల లోపు చిన్నారులకు కూడా టీహెచ్ఆర్ కింద నరకులు ఇస్తారన్నారు. టీహెచ్ఆర్‌కు విముఖత చూపే వారు పాత పద్ధతిలోనే అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేయవచ్చన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌లో 3 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, అర లీటరు పామాయిల్, 5 లీటర్ల పాలు, 2 కిలోల చోడిపిండి, కిలో అటుకులు, పావు కిలో బెల్లం, పావు కిలో ఖర్జూరం, పావు కిలో వేరుశనగ చిక్కీలు, 25 కోడిగుడ్లు (12 గుడ్లు ఒకసారి, 15 గుడ్లు మరోసారి) ఇస్తారు. 6 నెలల నుంచి మూడేళ్ల లోపు చిన్నారులకు రెండున్నర కిలోల బాలామృతం, రెండున్నర లీటర్ల పాలు, 25 గుడ్లు ఇస్తారు. 3 నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజనంతో పాటు ఉడకబెట్టిన కోడిగుడ్డు, 100 మిల్లీలీటర్ల పాలు అందజేస్తారు. టేక్ హోమ్ రేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ, సాధికారత అధికారి జి.జయ దేవి కోరారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా నేటి నుంచి టేక్ హోం రేషన్ పది రకాల సరకులతో ప్రత్యేక కిట్లు ఈకార్యక్రమంలో సిడిపిఓ శ్రీకాకుళం శోభ, రామారావు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమ్మ పాలు అమృతం

పార్వతీపురం: అమ్మ పాలు అమృతం అని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు అన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తల్లి పాలు ఎంతో శ్రేష్ఠమైనవని, బిడ్డను ఆనారోగ్యం నుండి దూరం చేస్తుందన్నారు. తల్లి పాలతో శిశు మరణాలు తగ్గించి వచ్చని నర్వేలు వెల్లడిస్తున్నాయని అన్నారు. నెలలు నిండకుండా పుట్టిన బిడ్డల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో తల్లిపాల పాత్ర కీలకమని ఆయన చెప్పారు.

మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారి కె. విజయ గౌరి మాట్లాడుతూ ముర్రుపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యం అన్నారు. తల్లిపాల ప్రాధాన్యత తెలియజేయుటకు తల్లిపాల వారోత్సవాలను ఈ నెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లిబిడ్డలకు ప్రయోజనకరం అన్నారు.

ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం. దేవుళ్ల నాయక్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆర్. శివ ప్రసాద్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

రూ.50కే సబ్సిడీ టమాటా..

విజయవాడ: ఆకాశాన్ని అంటిన టమాటా ధరలతో ప్రజలు బెంబేలెత్తిపోతుంటే.. మరోవైపు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ టమాటా కష్టాలు మాములుగా లేవు. గత వారం రోజులుగా విజయవాడ వ్యాప్తంగా ప్రభుత్వం అందించే 50 రూపాయల సబ్సిడీ టమాటాలు రాకపోవటంతో అల్లాడారు జనం. ఇవాళ మార్కెట్ కు సబ్సిడీ టమాటాలు రావటంతో అన్ని మార్కెట్లలో కిలో మీటర్ల మేర క్యూ లైన్స్ దర్శనం ఇచ్చాయి. ఉదయం ఏడు గంటల నుండే క్యూ లైన్లలో టమాటాల కోసం వేచి ఉన్నారు పబ్లిక్. విజయవాడలో వున్న అన్ని ప్రధాన రైతు మార్కెట్లలో ఇదే పరిస్థితి నెలకొంది. వారానికి ముందు రైతు మార్కెట్ లలో కేజ టమోటో ధరలు 100 రూపాయలు ఉండేవి కాస్త ఇప్పుడూ 150 కు చేరుకున్నాయి. నిన్న150 ఉన్న కేజ టమాటాలు ఇవాళ 145 కు వచ్చాయి. నిన్న ఒక్కరోజే దాదాపు కేజపై 20 రూపాయలు ధర పెరిగిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమైపోతుంది. రైతు మార్కెట్ లోనే ఇంత దారుణమైన ధరలు ఉంటే రిటైల్ మార్కెట్‌లో డబుల్ సెంచరీ దాటేశాయి టమాటా రేట్లు. చాలా మార్కెట్లలో అయితే గడిచిన వారం రోజులుగా అసలు టమోటాలు కనిపించలేదు. పెరిగిన రేట్లతో రైతు బజార్ బోర్డు ధర గిట్టుబాటు కాక బయికాట్ చేసారు వ్యాపారాలు రిటైల్ మార్కెట్ లో మిగిలిన కూరగాయలు కొందేనే టొమాటోలు అమ్ముతూ అని రూల్ కూడా పెట్టారు వ్యాపారులు. దాంతో సబ్సిడీ టమాటాలు కోసం ప్రజలు పడిగాపులు కాస్తున్నారు.

ఒక్క మనిషికి 2కేలోల చొప్పున మాత్రమే ఇస్తున్న 50 రూపాయల టమాటాల కోసం పనులన్నీ మానేసుకుని రేషన్ షాపు వద్ద, లేదంటే, ఒకప్పుడు నల్లా నీటి కోసం క్యూ లైన్లలో నిలబడినట్టుగా తెల్లవారకముందే సబ్సిడీ టమాటాల కోసం క్యూ కడుతున్నారు జనాలు. గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడి తీసుకున్న టమాటాలు.. తీరా ఇంటికి వెళ్లి చూస్తే.. నాసికరం, కుళ్ళిన టమాటాలు ఉంటున్నాయని వాపోతున్నారు.

శ్రీ క్షేత్రం రా శ్రీనివాసునికి పంచామృత అభిషేకాలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం లో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఇశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవేంకటేశ్వరస్వామికి పంచామృత అభిషేకాలు,అర్చన, ప్రత్యేక పూజలు గావించారు. శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి శ్రినివాస రమేష్ ఆచార్యులు ,చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా శ్రినివాసునికి ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైకుంఠ నారాయణునికి ప్రత్యేక పూజలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో వైకుంఠనారాయణునికి ప్రత్యేక పూజలు చేసారు. శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం దేవాలయం అర్చకులు చాణక్య,శ్రీ హర్షల ఆధ్వర్యంలో శ్రీదేవి,భూదేవి సమేత వైకుంఠనారాయణునికి వేదమంత్రాల నడుమ సుప్రభాతం, పంచామృతాభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేసారు. ఈ ఉత్సవంలో ఎస్ఎస్ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

పింగళి వెంకయ్య 147వ జయంతి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జాతీయ జెండా రూపకర్త శ్రీ పింగళి వెంకయ్య గారి 147వ జయంతి కార్యక్రమాన్ని శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు ఘనంగా నిర్వహించారు. వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్.జహీర్ అహ్మద్ గారి, రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ మక్బుల్ అహ్మద్ గారి అధ్వర్యంలో పింగళి వెంకయ్య గారి జయంతి కార్యక్రమాన్ని, 147 అడుగుల భారీ జెండా ర్యాలీ ప్రదర్శనను నిర్వహించారు. ముందుగా పింగళి వెంకయ్య గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం 147 అడుగుల భారీ జాతీయ జెండాను వివేకానంద సంస్థ దగ్గర నుండి, రాణి బొమ్మ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ గారు మాట్లాడుతూ అధికారికంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పింగళి వెంకయ్య గారి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించాలని, అలాగే పార్లమెంటులో వెంకయ్య గారి విగ్రహాన్ని ప్రతిష్టించాలని, మన భారత దేశ విశిష్టతను తెలిపే విధంగా జాతీయ జెండాను రూపొందించిన వెంకయ్య గారికి భారతరత్న బిరుదును ప్రకటించాలని ఆయన కోరారు. జాతీయ జెండా ర్యాలీలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని, దేశభక్తిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు గారు, సత్తిబాబు గారు, లక్ష్మణరావు గారు, సొంబాబు గారు, తాతబ్బాయి గారు, ఈశ్వరరావు మరియు సంస్థ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

రోడ్ల విస్తరణకు అంగీకార పత్రాలు స్వీకరించిన ఎమ్మెల్యే

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం ప్రధాన రోడ్డు 90 అడుగుల విస్తరణలో నేపధ్యంలో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ బుధవారం భవన యాజమానుల నుండి అంగీకార పత్రాలు స్వీకరిస్తున్నారు. ప్రతీ భవన యాజమానిని కలిసి రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా పలువురు యాజమానులు స్వయంగా అంగీకార పత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు, భవన యజమానుల ఆకాంక్షల మేరకే 90 అడుగులకు రోడ్డు కుదించామని చెప్పారు. దీనికి అందరూ భవన యజమానులు అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా తగ్గించాలని కొందరు పట్టుబడుతున్నారని, కొందరు భవన యజ మానులు కూడా తప్పదారి పట్టిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి ప్రచారాలు నమ్మవద్దని, ఇంతకన్నా తగ్గించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యేఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్‌లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, మాకిరెడ్డి బుల్లి దొర, సిరసపల్లి నాని, మున్సిపల్ కమిషనర్ కనకారావు, టౌన్ ఎస్సై గోవిందరావు, వైసీపీ నాయకులు యాదగిరి శేషు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అమర్నాథ్ టిడ్కో గృహాలు లబ్ధిదారులకు వెంటనే అందజేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి శాసనసభ్యుడు జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్ కుసొంత పనులపై ఉన్న శ్రద్ధ పేదల సంక్షేమ పట్ల లేదని అనకాపల్లి పట్టణములో పేద ప్రజలకు తీరని అన్యాయం చేశారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసుండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అమర్నాథ్ పై విరుచుకుపడ్డారు. బుధవారం మండలంలోని టిడ్కో గృహాలు తెలుగుదేశం నాయకులు పరిశీలించారు. పట్టణ పరిధిలో నిరుపేదలు 5600 మంది ఉన్నారని ప్రభుత్వపరంగా లెక్కలు తేల్చగా వారిలో చాలామందికి 3,415 మందికి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు టిడ్కో గృహాలను సత్యనారాయణపురం, కొండ కొప్పాక, శిరసపల్లి, రాజుపాలెం గ్రామాల్లో జీవీఎంసీ పరిధిలో నిర్మించి 2018 డిసెంబరు లో లబ్ధిదారులు గృహప్రవేశాలు చేశారని, వారు కరెంటు మీటర్లు ఆర్ఈసీస్ వారికి చెల్లించి మీటర్లు కూడా పొంది ఉన్నప్పటికీ అనకాపల్లి ప్రజలు ఓట్లు వేసిన అమర్నాథ్ 1270 గృహాలను విశాఖపట్టణం దక్షిణ నియోజకవర్గానికి కేటాయించడం చూస్తే ఇతను అనకాపల్లి కి శాసనసభ్యుడా? దక్షిణ నియోజకవర్గంకి శాసనసభ్యుడా? తెలపాలని నాగ జగదీష్ ప్రశ్నించారు. ఓట్లు వేసిన

ప్రజలకు పంగనామాలు పెట్టి దక్షిణ నియోజకవర్గ లబ్ధిదారులతో అవినీతికి పాల్పడి వారికి కేటాయించారని ఇంత నీతిమాలిన ఎమ్మెల్యేను ఏనాడు అనకాపల్లి నియోజక వర్గంలో చూడలేదని ఆయనకు సొంత నియోజకవర్గ అనకాపల్లి కంటే విశాఖపట్నం పై మోజు ఎక్కువ అని స్థానికులను గెలిపించుకోవడం వల్ల ఇటువంటి అగచాట్లు అనకాపల్లి ప్రజలు ఎదుర్కొంటున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు. కొప్పాకలో 48 గృహాలు నిర్మిస్తే ఒక్కరికి ఇవ్వకపోవడం, సిరసపల్లిలో 48 ఇల్లు నిర్మిస్తే స్థానికులకు 3ఇల్లు కేటాయించారని, మూడు ప్రాంతాల్లో 576 నిర్మిస్తే అందులో 544 విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చారని అనకాపల్లిలో పేదలకు అమర్నాథ్ ఎంత అన్యాయం చేస్తున్నారో తేట తెల్లమవుతుందని నాగ జగదీష్ అన్నారు. 2021జనవరి నెలలో ముఖ్యమంత్రి జగన్ టిడ్కో గృహాలకు మౌలిక వసతులు కల్పించడం కోసం 3620 కోట్లు రూపాయలు కేటాయించినట్లుగా పత్రికా ప్రకటనలు గుప్పించారని కానీ నేటికీ నాలుగు సంవత్సరాలు అవుతున్న రోడ్లు లేవు, కాలువలు లేవు, మంచినీరు సదుపాయం కల్పించలేదు, అయినప్పటికీ తగుదు నా మ్మా అని టిడ్కో చైర్మన్ జమ్మన ప్రసన్న కుమార్ అనకాపల్లి వచ్చి నత్యనారాయణపురం గృహాలను ఏప్రిల్ నెల లో పరిశీలించి మే 31 నాటికి లబ్ధిదారులకు అందిస్తామని ప్రకటనలు చేసి వెళ్ళిపోయారు . మంత్రి అమర్నాథ్ కు అనకాపల్లి అభివృద్ధి పట్టదని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో మెడికల్ కళాశాల విషయంలో కూడా అనకాపల్లి నుండి మాకవరపాలెం తరలిపోయిన నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించారని,అదే విధంగా మెట్ట ప్రాంత రైతుల కోసం తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మంజూరు చేసిన హార్టికల్చర్ పరిశోధన కేంద్రాన్ని పులివెందుల తరలిపోయినా నోరు మెదపలేదని అలాగే కార్మికుల సంక్షేమాన్ని ఉద్ధరిస్తామని కోరుకులో ఆటోనగర్ కు శంకుస్థాపన చేశారే తప్ప అడుగు ముందుకు పడలేదని పదవీకాలం కేవలం ఆరుమాసాలే ఉందని ఎన్నికలు సమీపిస్తున్న వేళ హడావిడిగా ప్రజలను మోసం చేయడానికి శంకుస్థాపనలు చేస్తూ కాలం గడిపేస్తున్నారని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. ఆగస్టు 15లోపు నాటికి టిడ్కో గృహాలను లబ్ధిదారులకు ఇవ్వని పక్షంలో అనకాపల్లిలో అమర్నాథ్ ను అడ్డుకుంటామని నాగ జగదీష్ హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ నారాయణ రావు బోడు వెంకటరావు బొడ్డేడ మురళి మల్ల గణేష్ సాలా నాయుడు కోన శ్రీనివాసరావు ఏ ల్లూరి రమణబాబు అంది బోయిన శేషు మల్ల శివనారాయణ శ్రీనివాసరావు బుద్ధ భువనేశ్వర్ పాలిమేర నాయుడు సూరిశెట్టి బాలమ్మ వేగి వెంకటరావు మద్దాల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్- కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, ఫీజుల దోపిడీ నివారించాలని ఆంధ్రప్రదేశ్ పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు కోన. లక్ష్మణ ఒక్క ప్రకటన లో డిమాండ్ చేశారు.

ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, విద్యా శాఖ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహణ, అర్హత అనుభవం లేని అధ్యాపకులతో బోధన, అనుమతులు లేకుండా కోచింగ్ సెంటర్ల నిర్వహణ వంటివాటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా హాస్టల్

నడుపుతున్నారని పేర్కొన్నారు. విద్య పేరుతో మానసిక శారీరక వేధింపులు, భౌతిక దాడులు చేయడం వంటి వివిధ ఘటనలు కొనసాగుతున్నాయన్నారు. విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం ఉచిత విద్య ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్య, ఆన్లైన్ ప్రవేశాలకు సంబంధించి తల్లిదండ్రుల్లో అవగాహన కల్పన, ప్రచారం చేయడం కానీ, అధికారులను గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందిని సమాయత్తం చేయడంలో ఎందుకు నూరు శాతం విజయం సాధించలేకపోయారని ప్రశ్నించారు. విద్యా వ్యాపారం కాకుండా ఫీజుల దోపిడీని అడ్డుకోవాలని, పిల్లల భద్రత రక్షణకు భరోసా ఇవ్వాలని లక్ష్మణ కిమాండ్ చేశారు.

ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య మంగళవారం లేఖ రాశారని గుర్తు చేశారు.

సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): బుధవారం నర్సీపట్నం మున్సిపాలిటీలోని 15వ వార్డులో ఐసిడిస్ సిడిపిఒ మేరీ సువార్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంపూర్ణ పోషణ(టేక్ హోమ్ రేషన్) కిట్లను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ చేతుల మీదుగా గర్భిణీలకు, బాలింతలకు పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు సీమంతాలు నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణీలు, బాలింతల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి, మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, కౌన్సిలర్లు మాకిరెడ్డి బుల్లిదొర, వీరమాచినేని జగదీశ్వరి, జగనన్న సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, వైసిపి నాయకులు భేతిరెడ్డి విజయ్, సూపర్‌వైజర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నానని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. బుధవారం నర్సీపట్నం మున్సిపాలిటీ 26వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వార్డు ప్రజలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతీ గడపకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ నిరంతరం పని

చేస్తున్నారన్నారు. రాజకీయాలు, పార్టీలతో పని లేకుండా సంక్షేమ పథకాలను నేరుగా అందజేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారని కొనియాడారు. సంక్షేమ పథకాలు పొందుతున్న వారంతా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, వైసిపి టౌన్ అధ్యక్షులు ఏకా శివ, వైసిపి కౌన్సిలర్లు,నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రావికమతం మండలం లో కలెక్టర్ సుడి గాలి పర్యటన

రావికమతం, (విశాఖ సమాచారమ్): రావికమతం మండలం లో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి సుడి గాలి పర్యటన చేశారు.ముందు గా కొత్తకోట (పి హెచ్ సి) ని పరిశీలించారు. ప్రస్తుత సీజన్ లో వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తం గా ఉండాలని అయన సూచించారు. పి హెచ్ సి కి వచ్చే రోగులు ఆధార్ ద్వారా అభా యాప్ లో నమోదు చేయాలన్నారు. ప్రతి రోజు వచ్చే ఒపీ కోసం సిబ్బంది ని అడిగి తెలుసు కున్నారు. ఐ రిస్క్ గర్భిణీలు పట్ల అప్రమత్తం గా ఉండాలని వారికి సకాలంలో వైద్య సేవలందించాలన్నారు. అలాగే చీమల పాడు పంచాయతీ లో పలు గ్రామాలు ని కూడా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి పర్యటించారు. ఈసందర్భంగా అయన తో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. గిరిజన ప్రాంతం జిలుగు లోవ రహదారి సౌకర్యం కి సంబంధించి 9.50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయటం జరిగింది. అదే విధంగా గతం లో జరిగిన నిరసన కార్యక్రమాలు కి స్పందించి, పలు పత్రికలు లో వచ్చిన కథనాలు మేరకు ఆయా గిరిజనులు కి ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఇంటి స్థలం కు నివాస ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసి అందజేశారు. గిరిజనులు స్వయంగా తయారు చేసుకున్న రహదారి ని చూసిన కలెక్టర్ వారిని అభినందనలు తెలియజేసారు.ఆయన తో పాటు తహసీల్దార్ మహేశ్వర రావు, ఎంపీడీఓ వెంకన్న బాబు, సర్పంచ్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పింగళి వెంకయ్య జయంతి

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): స్వాతంత్ర సమరయోధుడు, భారత జాతీయ పతాకం రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి వేడుకను నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో గ్రంథాల యాధికారి దమయంతి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు విక్రాంత లైబ్రేరియన్ కె. త్రిమూర్తులు ముందుగా పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక తెలుగువాడు జాతీయ జెండాను రూపకల్పన చేయడం తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు. ఆ జెండా ఎలుగులోనే స్వతంత్రం సాధించుకోవడం గొప్ప విషయన్నారు. జెండాకు ఉన్న మూడు రంగులు కాషాయ రంగు త్యాగానికి, తెలుపు రంగు స్వచ్ఛతకుపచ్చ రంగు సాఫల్యతకు, చిహ్నాలు కాగా మధ్యలో ఉన్న అశోక చక్రం ధర్మానికి గుర్తుగా నిలిచాయన్నారు. పింగళి వెంకయ్యతో కలిసి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గన్న గాడిపర్తి హరినిర్వేక్షమరావు, అయ్యంకిని వెంకటరమణయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య గ్రంథాలయ ఉద్యమ కారులు కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. అనంతరం విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పి. ప్రభాకర్, లైబ్రేరియన్ పి.దమయంతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చదువరులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గన్నారు, పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా గ్రంథాలయంలో విద్యార్థులకు ఉన్నాస పోటీలు నిర్వహించారు.

చురుగ్గా ఓటర్ల నమోదు కార్యక్రమం

రావికమతం, (విశాఖ సమాచారమ్): బంధించి ఓటర్ల నమోదు కార్యక్రమం చురుగ్గా సాగుతుంది. చోడవరం నియోజకవర్గం ఎస్సికల చోడవరం నియోజకవర్గం బుచ్చయ్యపేట, రావికమతం మండలాలలో ఎస్సికలకు సంబంధించి అధికారిని ప్రమీల గాంధీ మరుపాక పంచాయతీలోని కొన్ని ఓటర్ బూతులను అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. ఏ విధంగా నమోదు చేస్తున్నారో పరిశీలించి తగు సూచనలు చేశారు. అలసత్వంగా ఉండకూడదని ఓటర్ల నమోదు ప్రక్రియలో పొరపాటు జరగకూడదని ఈ సందర్భంగా కొన్ని సూచనలు చేశారు. బుచ్చయ్యపేట మండలం పలు వార్డుల్లో మరియు రావికమతం మండలం ఏ. పాస్పటేలు గ్రామ వార్డుల్లో సిబ్బంది ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతంగా చేస్తున్నారు

6వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి నాగ

విజయనగరం: జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ ఈ నెల 6వ తేదీన జిల్లాలో పర్యటించనున్నారు. ఆరోజు ఉదయం 9.30కు విశాఖపట్నం నుంచి బయలుదేరి, రోడ్డు మార్గం గుండా 11 గంటలకు ప్రభుత్వ అతిథిగృహానికి చేరుకుంటారు. ఉదయం 11.20కి పట్టణంలోని మహారాజ గురజాడ స్వగృహాన్ని సందర్శిస్తారు. 11.30కి కెడిఏ సమావేశ మందిరం చేరుకొని, అధికారులు, అనధికారులను కలుస్తారు. అక్కడ జరిగే ఏపియుడబ్ల్యుజె సమావేశంలో పాల్గొంటారు. అనంతరం 3.30 గంటలకు బయలుదేరి విశాఖపట్నం వెళ్తారు.

ఇంటికే పోషకాహార కిట్లు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): గర్భిణులు, బాలింతల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ-ఇంటికే రేషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి తూర్పుగోదావరి జెడ్పీ ఛైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు పేర్కొన్నారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ వినోకానందహాల్‌లో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ-ఇంటికే రేషన్ కార్యక్రమం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జెడ్పీ ఛైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు, జాయింట్ కలెక్టర్ ఇలక్కియ.. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు టి.ఆదిలక్ష్మి, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకాంతిప్రి, కాకినాడ నగరపాలక సంస్థ మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, కాకినాడ పట్టణ మార్కెటింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, కాకినాడ జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కె.ప్రవీణ తదితరులతో కలిసి హాజరయ్యారు. గర్భిణులు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ బేక్ హెూం రేషన్ కిట్లను అందజేసి.. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ ఎంతో ముందు మావుతో గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్ రెడ్డి మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్లు తెలిపారు. రక్షహీనత సమస్యల నుంచి బయటపడేందుకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు ఉపయోగపడతాయన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ ఛైర్‌పర్సన్ వేణుగోపాలరావు సూచించారు.

నాణ్యమైన ఆహార దినుసులు కిట్లు: జాయింట్ కలెక్టర్ ఇలక్కియ

కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి పోషకాహారం తీసుకునేందుకు ఇబ్బంది అవుతుండని లబ్ధిదారులు చెబుతుండటంతో ప్రత్యేకంగా సర్వే నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో 11,064 మంది గర్భిణులు, 9,108 మంది బాలింతలు ఉన్నట్లు తెలిపారు. వీరి విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ-ఇంటికే రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వివరించారు. గర్భిణులు, బాలింతలకు ప్రతి నెలా బియ్యం, కందిపప్పు, పాలు, గుడ్లు తదితర పది రకాల అత్యంత నాణ్యమైన ఆహార దినుసులతో కూడిన కిట్లను అందజేయనున్నట్లు తెలిపారు. ముఖ్య గుర్తింపు విధానం ద్వారా కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా అమలుచేయనున్నట్లు వెల్లడించారు. కాకినాడ జిల్లా పరిధిలోని తొమ్మిది ఐసీడీఎస్ ప్రాజెక్టులకు సంబంధించి 1,986 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతలకు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చుతున్నట్లు వివరించారు. గర్భిణులు, బాలింతలు కిట్లలోని ఆహార పదార్థాలను కచ్చితంగా తీసుకోవాలని.. గర్భిణులు ఆరోగ్యంగా ఉంటే వారికి పుట్టే పిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. గర్భిణులు ఫ్యామిలీ ఫిజిషియన్ విధానాన్ని సద్వినియోగం చేసుకొని రెగ్యులర్ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ సూచించారు. బేక్ హెూం రేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించినందుకు గౌరవ ముఖ్యమంత్రికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకాంతిప్రి, కాకినాడ నగరపాలక సంస్థ మాజీ మేయర్ సుంకర శివప్రసన్న తదితరులు గర్భిణులు, బాలింతలకు శుభాకాంక్షలు తెలియజేసి.. కార్యక్రమం అమలులో జరిగే ప్రయోజనాలను వివరించారు. పోషకాహారం ఆవశ్యకత, ఫోర్టిఫైడ్ బియ్యం పోషక విలువల గురించి ఐసీడీఎస్, పౌర సరఫరాల అధికారులు వివరించారు. కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కె.ప్రవీణ, జిల్లా శిశు సంరక్షణ అధికారి సీహెచ్ వెంకటరావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ డి.వుష్పామణి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరామణి, డీఎస్‌వో ఎంవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ-బేక్ హెూం రేషన్ కిట్‌లోని వస్తువులు: మూడు కిలోల బియ్యం, కిలో కందిపప్పు, అర లీటరు పామాయిల్, 4.5 లీటర్ల పాలు, 25 కోడి గుడ్లు (నెలకు 12 గుడ్లు ఒకసారి, 13 గుడ్లు మరోసారి), రెండు కిలోల చోడి పిండి, కిలో ఆటుకులు, పావు కిలో బెల్లం, పావు కిలో ఖర్జూరం, పావు కిలో వేరుశనగ చిక్కీలు.

ఆరు నెలల నుంచి 3 ఏళ్ల వరకు చిన్నారులకు కూడా రెండున్నర కిలోల బాలామృతం, రెండున్నర లీటర్ల పాలు, 25 కోడిగుడ్లు బేక్ హెూం రేషన్ (టీహెచ్‌ఆర్) విధానంలోనే అందిస్తున్నారు.

మూడేళ్ల నుంచి ఆరేళ్ల వరకు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే మధ్యాహ్న భోజన పథకంతో పాటు ఉడకబెట్టిన కోడి గుడ్డు, పాలు అందజేస్తున్నారు.

తల్లిపాలు వారోత్సవాలు... ఐసీడీఎస్

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా ఐసీడీఎస్ కార్యాలయం పరిధిలో వారోత్సవాలు ఘనంగా జరిపారు. నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థులకు తల్లిపాల వాటి ప్రాముఖ్యత గురించి తెలుపుతూ వారోత్సవాలపై అవగాహన ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీడిపిఓ ఎం శ్రీవిద్య సూపర్వైజర్లు లలిత తులసి హైమావతి దుర్గ నిషా అంగన్వాడి కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు కళాశాల అధ్యాపక అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

జిల్లాలో సజావుగా ఇంటింటి సర్వే

కాకినాడ, (విశాఖ సమాచారమ్): భారత ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలకు అనుగుణంగా ఓటర్ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్-ఎస్ఆర్)-2024 కార్యకలాపాలో పాటు ఓటర్ జాబితా ఇంటింటి సర్వే జిల్లాలో విజయవంతంగా సాగుతున్నాయని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ.. డీఆర్‌వో కె.త్రిదర్‌రెడ్డితో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ బీఎల్‌వోల ద్వారా 2023, జులై 21న ఇంటింటి సర్వే ప్రారంభమైందని.. ఈ ప్రక్రియ అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో సజావుగా సాగుతోందని.. ఇప్పటికి 25.60 శాతం మేర గృహ సందర్శన జరిగిందని వెల్లడించారు. ఫారం-6 ద్వారా 2024, జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇంటింటి సర్వేకు సంబంధించిన వివరాలను ప్రతి వారం నియోజకవర్గ, జిల్లాస్థాయిలో జరిగే సమావేశాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరుగుతుందని.. ఏవైనా సందేహాలున్నా నివృత్తి చేయనున్నట్లు తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ఇప్పటికే బీఎల్‌వీలను నియమించినందున.. ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2024 కింద దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని కోరారు. సమావేశంలో ఆర్.వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ కాంగ్రెస్), జి.సాయిబాబు (తెలుగుదేశం), కె.పోతురాజు (కాంగ్రెస్), పి.రవికుమార్ (బీజేపీ), కె.వీరబాబు (సీపీఎం), ఎస్.అప్పారావు (బీఎస్పీ), ఎం.రాజశేఖర్ (సీపీఎం), ఎన్.శివ(ఆమ్ ఆద్మీ పార్టీ) తదితరులు హాజరయ్యారు.

సామర్లకోటలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ హాల్టింగ్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ గారి కృషి తో గురువారం నుండి సామర్లకోట రైల్వే స్టేషన్ లో 20833/20834 నందే భారత్ exp విశాఖపట్నం నుండి సికింద్రాబాద్ మరియు సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం కు వెళ్లు expకు స్టాపింగ్ హాల్ట్ ఇవ్వడమైనది.

గురువారం ఉదయం 7.00 గంటలకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైయిన్ సామర్లకోటలో ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది.

కావున ఈ కార్యక్రమంలో మీరు అందరూ భాగస్వాములు కావాలని ఈ విషయాన్ని పత్రికా ముఖంగా ప్రచురించి ప్రజలందరికీ తెలుపవలసినదిగా కోరు చున్నాము.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా

1)కాకినాడ ఎంపీ గౌరవనీయులు వంగా గీతా విశ్వనాథ్.

2) రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు.

3)పెద్దాపురం ఎమ్మెల్యే గౌరవనీయులు నిమ్మకాయల చినరాజప్ప గారు మరియు సామర్లకోట పురపాలక సంఘ చైర్మన్ శ్రీమతి గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి గారు మరియు ZRUCC సభ్యులు-శ్రీ రావుల మధవరావు బోడపాటి శ్రీను, DRUCC సభ్యులు మద్దాల శ్రీను, మరియు అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు అందరూ ఉదయం 07.00 గంటలకు ఈ కార్యక్రమానికి విచ్చేయుయున్నారు.

తల్లీబిడ్డా ఆరోగ్యంగా ఉండాలి

విజయనగరం: తల్లి బిడ్డా ఆరోగ్యంగా ఉండాలని, భవిష్యత్ తరాలు శక్తిమంతంగా మారాలన్న గొప్ప లక్ష్యంతో, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకాన్ని ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహనరెడ్డి ప్రవేశపెట్టారని, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. అక్కా చెల్లెమ్మలను సొంత అన్నలా చూసుకుంటూ, వారి సంక్షేమం కోసం సీఎం నిరంతరం తపన పడుతున్నారని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బేక్ హెూం రేషన్ పంపిణీ కార్యక్రమానికి, జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం శ్రీకారం చుట్టారు. జిల్లా మహిళాశిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఒక్కొక్కరికీ సుమారు రూ.1010 విలువైన పోషకాహార కిట్లను అందజేశారు.

ఈ సందర్భంగా ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, గర్భిణులు, బాలింతల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందని చెప్పారు. దీనిలో భాగంగానే ఇంటికి తీసుకువెళ్లేందుకు వీలుగా పోషక పదార్థాల కిట్లను రూపొందించి అందజేస్తోందని చెప్పారు. ఈ పదార్థాల నాణ్యతను నేరుగా ముఖ్యమంత్రే పరిశీలించి, అందిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా సచివాలయాల స్థాయిలోనే వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి, వైద్య సదుపాయాలను గ్రామీణ స్థాయిలోనే అందుబాటులో ఉంచారని చెప్పారు. గర్భం దాల్చిన దగ్గరనుంచీ, వారి ఆరోగ్యం పట్ల నిశ్చిత పర్యవేక్షణ ఉంచాలని మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులకు సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేయా లని, వారికి ఎటువంటి లోటు రాకుండా చూడాలని కోరారు.

బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసల అప్పారావు మాట్లాడుతూ, తల్లిబిడ్డా ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం ముఖ్యమని అన్నారు. గర్భిణులు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పోషక పదార్థాలను వినియోగించాలని కోరారు. సమయానికి ఆహారం తీసుకోవాలని, పిల్లలెంత వరకు టివి, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని కోరారు. తప్పనిసరి అయితే తప్ప సైకిలియన్ జోలికి పోకుండా, పిల్లలెంత వరకు బిడ్డను సహజసిద్ధంగా కనడం ఎంతో శ్రేయస్కరమని పేర్కొన్నారు. మాతృత్వం ఒక వరం అనీ, సరోగసీ విధానం సరికాదని సూచించారు.

ఎంఎల్‌సీ డాక్టర్ పీ.సురేష్‌బాబు మాట్లాడుతూ, సీఎంకే మహిళలందే ప్రత్యేక అభిమానమని అన్నారు. వారి సంక్షేమం కోసం నిరంతరం తపన పడుతుంటారని, ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం క్రింద ప్రభుత్వం అందిస్తున్న పదార్థాలను వినియోగించుకోవాలని కోరారు.

రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు జి.ఉమ, బాలల హక్కుల కమిషన్ జిల్లా ఛైర్‌పర్సన్ హిమబిందు, డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన, జిల్లా పరిషత్ మహిళా సంక్షేమ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ శాంతకుమారి, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ఎం.లలిత యాదవ్ మాట్లాడారు. మహిళలు గర్భిణిగా ఉన్నప్పుడు, బిడ్డకు పాలిచ్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా, తల్లిపాల విశిష్టతను వివరించారు. సామూహిక సీమంతం కార్యక్రమాన్ని కన్నుల పండుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీఆర్ఓ ఎం.గణపతిరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారతాధికారిణి బి.శాంతకుమారి, ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

%ఎ19

త్రాగునీటి బోర్ కు భూమి పూజ చేసిన దొండరాంబాబు

రావికమతం, (విశాఖ సమాచారమ్): బోడవరం నియోజకవర్గం బుచ్చెయ్య పేట మండలం కందిపూడి గ్రామం వద్ద జడ్పిటిసిల జల్ ఫారం అభ్యర్థుడు బుచ్చియపేట జడ్పిటిసి దొండ రాంబాబు త్రాగు నీటి బోరుకు భూమి పూజా చేసి కార్యక్రమం చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పాలాలు వద్ద అవసరమైన చోట ఇంకా మరిన్ని బోర్లు చేదవరం శాసన సభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆదేశాల మేరకు సువనల మేరకు ఏర్పాటు చేయనున్నామని అన్నారు.రైతు సంక్షేమమే మన ప్రభుత్వం ధ్యేయం అనీ దొండ రాంబాబు తెలిపారు.

మీ అభిమాన తారలు కుటుంబాలతో కలిసి సందడి చేయనున్న సిలికాత్తి షో, ఫ్యామిలీ నెం.1 ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు, మీ జీ తెలుగులో!

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తెలుగు ప్రేక్షకులను అలరించేలా సరికొత్త కాన్సెప్టతో రియాలిటీ షోలను అందిస్తున్న ఛానల్ జీ తెలుగు. ఆదివారం మరింత వినోదాన్ని అందించడానికి సూపర్ క్వీన్, లేడీస్ & జెంటిల్మన్ వంటి షోలతో అలరించిన జీ తెలుగు ఈ వారం నుంచి మరో సరికొత్త షోతో మీ ముందుకు రానుంది. తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ కుటుంబాలతో కలిసి సందడి చేయనున్న షో ఫ్యామిలీ నెం.1. ప్రముఖ యాంకర్ రవి, రోహిణి హోస్ట్ చేయనున్న ఈ షోలో ఎనిమిది సెలబ్రిటీ కుటుంబాలు పాల్గొననున్నాయి. ప్రేక్షకులకు అంతులేని వినోదాన్ని అందించడానికి సిద్ధమైన ఫ్యామిలీ నెం.1 ఆగస్టు 6న ప్రారంభమై ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు, మీ అభిమాన ఛానల్ జీ తెలుగులో ప్రసారం అవుతుంది.

కామెడీ పంచులు, అదిరిపోయే టైమింగ్స్ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకునే రవి, రోహిణి హోస్ట్ చేస్తున్న ఫ్యామిలీ నెం.1లో ఎనిమిది సెలబ్రిటీ ఫ్యామిలీస్ కలిసి కొన్ని ఫాలెంజింగ్ గేమ్స్ లో తలపడనున్నాయి. అన్ని కుటుంబాలు ఆసక్తికరమైన పేర్లతో ఈ షోలో పాటిదారులుగా అలరించేందుకు సిద్ధమయ్యాయి. కామెడియన్ ధ్రువ్ తన కుటుంబంతోపాటు, ప్రముఖ బుల్లితెర నటులు సిద్ధు, విష్ణు ప్రియ సీనియర్ హీరోయిన్ రాశి కలిసి, ప్రముఖ నటి శ్రీ లలిత తన కుటుంబంతోపాటు ఏకనాథ్ హరికతో కలిసి, నటి మహేశ్వరి తన కుటుంబంతోపాటు అర్జున్ అంబటితో కలిసి, వికిత్రన నటుడు ప్రొటేష్ తన కుటుంబంతోపాటు అప్సారా జోడీతో కలిసి, ప్రముఖ నటుడు కౌశల్ మండా తన కుటుంబంతోపాటు ప్రభాకర్ జోడీతో కలిసి, పాపులర్ సింగర్ కృష్ణచైతన్య %ఉ% మృదుల జంట సాకేత్ జోడీతో కలిసి, యాంకర్ ధరణి ప్రియ తన కుటుంబంతోపాటు సాహెత్ తో కలిసి ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ కుటుంబాలు వారం వారం సరికొత్త టాస్కో పాల్గొంటూ వినోదం పంచడంతోపాటు తమ జీవితాల్లోని ఒడిదొడుకులు, తాము ఎదుర్కొన్న పరిస్థితులు, సాధించిన విజయాలను ప్రేక్షకులతో పంచుకోనున్నాయి. ఈ కుటుంబాల్లోని సభ్యులు తమ ప్రేమకథలు, ఎదుర్కొన్న కష్టనష్టాలతోపాటు మరెన్నో ఆశ్చర్యకరమైన సంగతులను ప్రేక్షకులతో పంచుకుంటారు. ఈ షో ద్వారా ప్రతి కుటుంబ బలం, బంధం, వారి మధ్యనున్న అనుబంధం ప్రేక్షకులకు పరిచయం కానున్నాయి.

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కాళ్ళలో సాధారణంగా పెద్దగా కనిపించే, పంకరలు తిరిగినట్టుగా వుండే ఆకుపచ్చ సిరలు, వెరికోస్ వీన్స్. ఇవి మన జీవనశైలి పరంగా కూడా గణనీయమైన ప్రమాదాన్ని కలిగిస్తాయి. ఈ సమస్య లక్షణాలలో అందం పరంగా అందోళనలు మాత్రమే కాకుండా వాపు,తీవ్రమైనలేదా బాధాకరమైన కాళ్ళు, పిగ్మెంటేషన్, చికిత్సకు లొంగకుండా పునరావృతమయ్యే గాయాలు మరియు ఆకస్మిక రక్తస్రావం వంటి తీవ్రమైన పరిస్థితుల వరకూ ఉంటాయి.

ఇటీవలి గణాంకాలు వెల్లడించే దాని ప్రకారం దాదాపు 40% మంది పెద్దలు వెరికోస్ వీన్స్ తో బాధపడుతున్నారు మరియు ప్రపంచవ్యాప్తంగా ఈ కేసుల సంఖ్య పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ పరిస్థితులకు చికిత్స చేయకుండా పదిలేస్తే, ఆ సమస్య మరింత తీవ్రమై రక్తస్రావం, గడ్డకట్టడం మరియు అల్సర్లు వంటి సమస్యలకు దారి తీస్తుంది, దానితో పాటుగా జీవన నాణ్యత పై ప్రతికూల ప్రభావమూ చూపుతుంది. ముందుగానే సమస్యను గుర్తించటం మరియు తగిన చికిత్స అందించటం ద్వారా వెరికోస్ వీన్స్ పురోగతిని తగ్గించుకోవచ్చు.

వెరికోస్ వీన్స్ కోసం మినిమల్లీ ఇన్వాసివ్ చికిత్స అవకాశాలు

విశాఖపట్నంలోని మెడికవర్ హాస్పిటల్స్‌లో న్యూరో వాస్కులర్ ఇంటర్వెన్షన్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సిబశంకర్ దత్తి మాట్లాడుతూ, "వైద్య సాంకేతికతలో ఇటీవలి పురోగతులు వెరికోస్ వీన్స్ చికిత్సలను తక్కువ హానికరంగా మార్చాయి, అసుపత్రిలో గడిపే సమయాన్ని తగ్గించాయి, రోగి సౌకర్యాన్ని పెంచటం లో పాటుగా రోగికి మెరుగైన ఫలితాలను ఇస్తున్నాయి. లేజర్ రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్ మరియు స్క్లెరోథెరపీ వంటివి గతంలో ఎక్కువగా వినియోగించిన చికిత్స విధానాలు అయితే, ఇప్పుడు మన భారతదేశంలో ఎఫ్ డి ఏ -ఆమోదిత చికిత్స అయిన ఆధునిక ఎడ్హెసివ్ చికిత్స అందుబాటులో ఉంది.

మూడు మైళ్లే దూరానికి అంత ఛార్జినా.. ఫైనైన్ ఉబర్ సీఈవో

వాషింగ్టన్ డీసీ: తక్కువ మంది డ్రైవర్లు అందుబాటులో ఉండి.. ఎక్కువ మంది ప్రయాణికులు క్యాబ్‌లు బుక్ చేయడానికి ప్రయత్నించినప్పుడు క్యాబ్ కంపెనీలు సర్జ్ ప్రైసింగ్ వసూలు చేస్తుంటాయి. అలా ఉబర్ కంపెనీ కేవలం మూడు మైళ్ల దూరానికి 52 డాలర్లు వసూలు చేసింది. ఈ విషయం తెలిసి ఆ కంపెనీ సీఈవో దారా ఖోస్రోషాహి ఆశ్చర్యపోయారు. ఆయనను ఇంటర్వ్యూ చేసేందుకు మాన్‌హట్టన్ నుంచి బయలుదేరి వెళ్లిన ఓ జర్నలిస్టుకే ఈ అనుభవం ఎదురైంది. 2.95 మైళ్ల దూరానికి టిప్‌తో కలిసి 51.69 డాలర్లు (భారతీయ కరెన్సీలో సుమారు రూ.4300) తీసుకున్నట్లు ఆ జర్నలిస్టు తన స్వీయ అనుభవాన్ని సీఈవోకు వివరించారు. మహా అయితే 20 డాలర్లు తీసుకుంటారని ఊహించిన ఆయన భారీ మొత్తం వసూలు చేశారని చెప్పగానే 'ఓ మై గాడ్.. వాట్' అంటూ నోరెళ్లిపెట్టారు.

లేహ్ అందాల వీక్షణాలనుకుంటున్నారా.. %x=ఋఱ% ప్యాకేజీ వివరాలివే..

ఆ డ్రైవర్‌కు కొన్ని నిమిషాల ముందు 20 డాలర్లు చూపించిందని జర్నలిస్టు స్నేవిన్ లెపి దారా దృష్టికి తీసుకెళ్లారు. సర్జ్ ప్రైస్ పేరిట భారీ మొత్తం పెరిగిందని చెప్పారు. ఈ సర్జ్ ప్రైసింగ్ అర్థం లేదంటూ జర్నలిస్టు.. ఖోస్రోషాహిని అన్నారు. ఈ విమర్శలపై స్పందించిన సీఈవో అధిక ధరలను సమర్థించుకునే ప్రయత్నం చేశారు. డ్రవ్యోల్బణం, కార్మికుల శ్రమకు తగిన ప్రతిఫలం అందించేందుకు ధరలు పెంచామని చెప్పారు. 'ప్రతీది మరింత ఖరీదవుతోంది. డ్రవ్యోల్బణం మన జీవితంలో భాగమైపోయింది' అని పేర్కొన్నారు. మేల్ పిరిధర్ మధ్య జరిగిన సంభాషణను తాజాగా ఓ కథనంలో ప్రచురించారు.

అమెరికాలో ఉబర్ ధరలు 2018 నుంచి 2022 వరకు డ్రవ్యోల్బణం కంటే నాలుగు రెట్లు పెరిగాయని పోస్ట్ ఇటీవల ఓ పరిదికలో వెల్లడించింది. దాదాపు 83 శాతం ఛార్జీలు పెరిగాయని తెల్చింది. మహమ్మారి ప్రబలిన సమయంలో డ్రైవర్ల కొరత కారణంగానే ఉబర్ ఛార్జీలు పెరిగాయని సీఈవో దారా ఖోస్రోషాహి చెప్పుకొచ్చారు. అయితే ఉబర్‌లో పనిచేస్తున్న డ్రైవర్ల సంఖ్య 2022 ఆగస్టు నాటికి 50 లక్షలకు చేరుకోవడం గమనార్హం.

గర్భిణీలకు మరియు బాలింతలకు ఇంటి వద్దకే పోషక ఆహారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ చిన్నయ్య దేవి అధ్వర్యంలో వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం బేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమం బుధవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దక్షిణ నియోజవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం క్రింద గర్భిణీ మరియు బాలింతలకు ఆహార వస్తువుల సరఫరా కోసం బేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని జిలా స్థాయిలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, ఆరేళ్ల లోపు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందన్నారు. అక్రమాలకు తావు లేకుండా ఫేస్ రిక్గ్నిజేషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) ద్వారా సరకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆరు నెలల నుంచి మూడేళ్ల లోపు చిన్నారులకు కూడా టీహెచ్ఆర్ కింద సరకులు ఇస్తారన్నారు. టీహెచ్ఆర్కు విముఖత చూపే వారు పాత పద్ధతిలోనే అంగన్వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేయవచ్చన్నారు.

మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ దిన్నయ్య దేవి ఈ పథకం క్రింద గర్భిణీ మరియు బాలింతకు ఫేజ్ -1 లో రైస్ -3కేజి, నూనె -500మిలీ ఎల్, పాలు -2.5 లీ , గుడ్లు-13 మరియు పోషకాహార కిట్ ద్వారా రాగి పిండి -2కేజి, అటుకులు- కేజి, బెల్లం-250గ్రామ్స్ వేరుశెనగ చెక్కి-250గ్రామ్స్ , ఎండు ఖర్జూరం -250గ్రామ్స్ అందించబడినది. మరియు ఫేజ్-2 లో పాలు -2.5లీ గుడ్లు-12 అందించబడుతుంది.

అలాగే విశాఖపట్నం జిల్లాలో ఉన్న 17386 మంది గర్భిణీ మరియు బాలింతలందరకు ఫేజ్ -1 మరియు ఫేజ్-2 ద్వారా టిహెచ్ఆర్ అందించబడుతుంది. ఉద్యోగస్థులైన తల్లి దండ్రులు తమ పిల్లలకు తల్లి పాలు కొనసాగించేందుకు సహకారిద్దాం " థీమ్ తో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగష్టు 1వ తేది నుండి 7వ తేదీ వరకూ జిల్లా లో గల అన్నీ అంగన్వాడీ కేంద్రాలలో ఈ కార్యక్రమం జరపబడునని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కు పరిరక్షణ సభ్యులు శ్రీ గండు సీతారాం,రీజనల్ చైర్ పర్సన్ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ. యం. మాధవి వర్మ,5th స్థాండింగ్ కమిటీ వైస్ట్ ఎ అనురాధ, జిల్లా పౌర సరఫరాల అధికారి సూర్యప్రకాశరావు, డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ జీవన్ రాణి, కేర్ కోఆర్డినేటర్ కె ఎన్ సుబ్రహ్మణ్యం, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్ట్ర వెంకటేశ్వరి, సిడిపిఓలు, అంగన్వాడీ కార్యకర్తలు,గర్భిణీలు మరియు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సెంటర్‌ను సందర్శించిన నగర మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అభివృద్ధి, పర్యావరణ నియంత్రణ కొరకు రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సెంటర్‌లు ఎంతో ఉపయోగపడతాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె నగరంలోని ఎండాడలోని త్రిబుల్ ఆర్ సెంటర్ లను మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు, లోడగల అప్పారావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సెంటర్‌ల ద్వారా ఎంతో ఉపయోగముందని, తక్కువ వినియోగం, పునర్వినియోగం, శుద్ధి చేసి వినియోగం (త్రిబుల్ ఆర్) పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అభివృద్ధి, పర్యావరణ నియంత్రణ కోసం ఎంతో ఈ సెంటర్ ఉపయోగపడాలని, వ్యర్థాల నిర్వాహణకు స్థిరమైన అభివృద్ధికి బాటలు వేస్తాయని మేయర్ పేర్కొన్నారు. వ్యర్థాలలో అనేక రకాల గాజు, కాగితం, మెటల్, ప్లాస్టిక్, డ్రెర్లు, దుస్తులు, పుస్తకాలు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాల్ని ఈ త్రిబుల్ ఆర్ సెంటర్ ద్వారా సేకరించి తద్వారా రీసైకిల్ ద్వారా పిల్లలకు పనికొచ్చే ఆట వస్తువుల తోపాటు వినియోగించుకోగలిగే అనేక వస్తువులు తయారు చేయొచ్చుఅన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి విశాఖను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ఎకో వైజాగ్ కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యవంతులుగా చేసి విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.

అనంతరం భీమిలి శాసనసభ్యులు మాట్లాడుతూ విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇటువంటి త్రిబుల్ ఆర్ సెంటర్ ల ద్వారా పనికిరాని వస్తువులతో అనేకమైన ఆకృతులను తయారు చేసి మరల వినియోగించవచ్చున్నారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఏఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో పాస్పోర్ట్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

కేంద్ర విద్యా శాఖ మంత్రిని కోరిన ఎంపీ సత్యవతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా లో కేంద్ర ప్రాంతీయ పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని (పి.ఎస్.కె) ఏర్పాటు చేయాలని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు బివి సత్యవతమ్మ కేంద్ర విదేశాంగ మంత్రి జయశంకర్ ని కోరారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లా స్థానిక జనాభా యొక్క దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యని

విశాఖపట్నం జిల్లాలో అనకాపల్లి , నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ల నుండి 2022 ఏప్రిల్ 4న ఏర్పాటు అయిందని తెలిపారు అనకాపల్లి జిల్లా ఆపారమైన ప్రాముఖ్యత, సంభావ్యత కలిగిన ప్రాంతం. అనకాపల్లిలో పాస్‌పోర్టు సేవా కేంద్రం లేకపోవడంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రస్తుతం, సమీప పాస్‌పోర్ట్ సేవా కేంద్రం విశాఖపట్నంలో ఉంది, ఇది చాలా కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ భౌగోళిక దూరం వల్ల పాస్‌పోర్ట్ సేవలను పొందాలనుకునే అనకాపల్లి జిల్లా వాసులపై పెను భారం పడుతుంది. చాలా మంది వ్యక్తులు, ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు అర్హికంగా వెనుకబడినవారు, పాస్‌పోర్ట్ సంబంధిత విషయాల కోసం ఇటువంటి దూర ప్రయాణాలు చేయడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారుఈ ప్రాంతంలో వేగంగా పెరుగుతున్న జనాభా, వాణిజ్యం పర్యాటక అవకాశాలను పరిగణనలోకి తీసుకుని , పాస్‌పోర్ట్ సేవలకు డిమాండ్ గణనీయంగా పెరిగిందని , కావున అనకాపల్లిలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల నిర్వాసితుల తక్షణ సమస్యలను పరిష్కరించడమే కాకుండా జిల్లా భవిష్యత్తు అవసరాలను కూడా తీర్చవచ్చు. అనకాపల్లిలోని జిల్లాకేంద్రంలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని త్వరితగతిన స్థాపన చేయడంలో కేంద్ర ప్రభుత్వం మరియు విదేశాంగ మంత్రిత్వ శాఖ వారి చొరవలో అనకాపల్లి జిల్లాలో ప్రాంతీయ కేంద్ర పాస్ పోర్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ మేరకు మంత్రివర్యులకు పార్లమెంట్ సభ్యులు లేఖను అందజేయడం జరిగింది.

4న ఆర్థిక కార్యాలయాల సముదాయం ప్రారంభం

రూ.14.30 కోట్లతో మూడంతస్థుల్లో కార్యాలయ భవనాల నిర్మాణం

విజయనగరం: నగరంలోని కలెక్టర్ కార్యాలయ సమీపంలో కొత్తగా నిర్మించిన ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యాలయాల సముదాయాన్ని (ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ కాంప్లెక్స్) రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మరియు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక,వాణిజ్య, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కలసి ఆగష్టు 4న ప్రారంభించనున్నట్లు జిల్లా ఖజానా లెక్కల అధికారి ఆర్.ఏ.ఎస్.కుమార్ వెల్లడించారు. ఆరోజు ఉదయం 11.00 గంటలకు జరిగే కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అధ్యక్షత వహిస్తారని, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, రాష్ట్ర ఖజానా మరియు లెక్కల శాఖ డైరక్టర్ డా.ఎస్.మోహనరావు పాల్గొంటారని తెలిపారు. రూ.14.30 కోట్ల వ్యయంతో మూడు అంతస్థుల్లో నిర్మించిన ఈ భవన సముదాయంలో జిల్లా ఖజానా అధికారి కార్యాలయంతో పాటు, పే అండ్ అకౌంట్స్ కార్యాలయం, ఏ.పి.ప్రభుత్వ బీమా కార్యాలయం, జిల్లా ఆడిట్ అధికారి(స్టేట్ ఆడిట్) కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

భాజపాలో చేరిన సినీనటి జయసుధ

ఢిల్లీ: ప్రముఖ సినినటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ భాజపాలో చేరారు. బుధవారం ఢిల్లీలోని భాజపా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రవ్యవహారాల ఇన్‌ఛార్జి తరుణ్‌చుగ్.. జయసుధకు భాజపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జయసుధ మాట్లాడుతూ.. ప్రధాని చేసిన అభివృద్ధి చూసి భాజపాలో చేరినట్లు చెప్పారు. ఏదాదిగా భాజపా నేతలతో సంప్రదింపులు జరుపుతున్నాను.. ఇవాళ పార్టీలో చేరినట్లు తెలిపారు. క్రైస్తవుల ప్రతినిధిగా స్వరం వినిపిస్తానని పేర్కొన్నారు.

జయసుధ సికింద్రాబాద్ లేదా ముషీరాబాద్ నుంచి పోటి చేసే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. భాజపా చేరికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ ఇటీవల అమెతో సమావేశమై పార్టీలోకి ఆహ్వానించగా, అందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఆ తర్వాత భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో భేటీ అయి చర్చించారు. ఈ క్రమంలో ఇవాళ భాజపా గూటికి చేరారు. గతంలో ఆమె కాంగ్రెస్‌పార్టీ తరపున సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిపొందిన విషయం తెలిసిందే.

జోన్ 3 రెవెన్యూ విభాగా అవకతవకలపై కమిషనర్ దృష్టి సారించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో, అవినీతి లేని పరిపాలన చేయాలని ద్రూఢ సంకల్పంతో ముందుకెళ్తున్న తరుణంలో , మహా విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా నియమించడం జరిగింది. ఆయన అవినీతిక తావు లేకుండా పనిచేస్తున్న తీరును ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఆయన పనితీరుపై ప్రజల వద్ద విశేష స్పందన లభించింది. ఆయన స్పందిస్తూ విశాఖ నగర పాలక సంస్థ జూన్ 3 లో రెవెన్యూ విభాగంలో దృష్టి సారించి, క్షుణ్ణంగా పరిశీలించినట్లయితే పలు ఆసక్తికరమైన అవినీతి బాగోతాలు బయటపడతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ అవినీతి భాగవతానికి కీలకంగా జూన్ ఆర్ ఐ అధికారి వ్యవహరిస్తున్నారని పలువురు లబ్ధిదారులు అవేదన వ్యక్తపరుస్తున్నారు. ఈమె చేస్తున్నటు వంటి వార్డుల్లో సచివాలయ అడ్మిన్‌తో పాటు ఉన్నత అధికారులపరులు తమ అధీనంలో ఉంటారని ఈమె బహిరంగనే చెప్పునారు. ఏదిసి,డిసిఆర్, కమిషనర్ స్థాయి కీ వెళ్ళ పలసిన ఫైల్ కూడా, జీవిఎంసి జోన్ 3 జోనల్ కమిషనర్ లాగిన్ లోనే ఏధిలీ చే వేయిస్తానని, హామీ ఇవ్వటం విశేషం. ఇందులో భాగంగా జీవిఎంసి వార్డ్ 11 లో సుమారుగా 5 సచివాలయాలు ఉన్నాయని, అందులో ఒక సచివాలయ అడ్మిన్ ఇదివరకు టాక్స్ కలెక్టరుగా పనిచేసేవారు. ఆమె జీవిఎంసి తొమిదో వార్డులో ప్రస్తుతం సచివాలయానికి అడ్మిన్ గా వ్యవహరిస్తున్నారు. ఆమె, ఆర్ ఐ , లు కలసి, ఒక్క ఫైల్ కి ఒక రేటు తీసుకొని ,ముడుపులు మత్తులో జోగుతున్నారని స్థానిక కార్యాలయంలోని గుసగుసలాడు తున్నారు. జీవిఎంసి తొమ్మిదో వార్డులో 11 సచివాలయ పరిధిలో ఎవరు ఇంటి పన్ను నిమిత్తం దరఖాస్తు చేసుకున్న వెంటనే లబ్ధిదారునికి ఫోన్ చేసి, లబ్ధిదారునికి భయభ్రాంతులతో గురిచేసి,ముడుపులను బె రసాలాలు కుదుర్చుకొని , ఫైలు అప్రూవల్ వేయిస్తారని పలువురు లబ్ధిదారులు చెప్పున్నారు. లబ్ధిదారులు ఆర్ ఐ, అధికారిని, ఎడిన్ చేసినటువంటి విషయాలు వ్యక్తపరిచినట్లయితే తక్షణమే మీ ఇంటి పన్ను రద్దు చేయడం జరుగుతుందని భయభ్రాంతులకు గురి చేసేటప్పటికీ, లబ్ధిదారుడు ఈ ఒప్పందాన్ని బయట పెట్టలేకపోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఈపట్టికైనా జోన్ 3 రెవెన్యూ అధికారిని వార్డ పరిధిలో చేస్తున్నటువంటి ఫైళ్లను మహా నగరపాలక కమిషనర్ గారు క్షుణ్ణంగా పరిశీలిస్తే.. నిజా నిజాలు బయట పడతాయని పలువురు లబ్ధిదా రులు కోరుతున్నారు. అలాగే ఏసిబీ విజిలెన్స్ అధికారులు కూడా జోన్ 3 జోనల్ కార్యాలయ రెవెన్యూ విభాగంపై ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది.

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 06-8-2023, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు

జనహిత మ్యాట్రిమొనీ

9393949345, 8074541283

Compli

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776